నవతెలంగాణ
మెదక్
1
శుక్రవారం | 16 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

సైన్స్ డే సందర్భంగా శ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు

నవతెలంగాణ -జహీరాబాద్

ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం జహీరాబాద్ ఆధ్వర్యంలో సైన్స్ ప్రాజెక్ట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని శ్రామిక విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్స్ బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 25 ఫిబ్రవరి ఆదివారం స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ లో ఈ పోటీల్లో 6,7, 8, 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ ప్రధానోపాధ్యాయుల అనుమతితో పాల్గొనవలసి ఉంటుందన్నారు. మెరుగైన జీవనం కోసం - సజనాత్మకత అనే అంశం పైన ప్రాజెక్టులు తయారు చేయవల్సివుంటుందన్నారు. జూనియర్స్ (6,7) సీనియర్స్ (8,9,10) కేటగిరిలలో ఐదు ఉత్తమ ప్రాజెక్టులకు సర్టిఫికెట్, మెమెంటో బహుకరించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ కెమిస్ట్రీ ప్రొఫెసర్ నాగేశ్వరరావు, ఇతర నిపుణులు న్యాయ నిర్ణేతలుగా పాల్గొంటారన్నారు.

ఆఖరి యోధులు పుస్తకాన్ని ఆవిష్కరించిన బీరయ్య యాదవ్

నవతెలంగాణ-సంగారెడ్డి



నవతెలంగాణా పబ్లికేషన్స్ వారు ముద్రించిన స్వాతంత్ర పోరాటంలో ఆఖరి యోధులు పుస్తకాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ నవతెలంగాణ పుస్తక ప్రదర్శనలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీరయ్య యాదవ్ మాట్లాడుతూ మంచి పుస్తకాలు స్నేహితుని లాంటిదనిపుస్తక పఠనం వల్ల గొప్ప గొప్ప వ్యక్తులు అయ్యారని అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత ఇందుకు మనకు ఆదర్శమని అన్నారు.విజ్ఞానమే మానవులకు గొప్ప సంపద అని అన్నారు.ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ప్రిన్సిపాల్ కోటయ్య, బుక్ ఫెయిర్ మేనేజర్ సతీష్, ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి నాయకులు ప్రవీణ్, బస్వరాజ్ పాల్గొన్నారు. పుస్తక ప్రియులు అందరు కొత్త బస్టాండ్ పూలె విగ్రహం వద్ద గల ఈ బుక్ ఫెయిర్ ను సందర్శించి మీకు నచ్చిన పుస్తకాలు కొనాలని విజ్ఞప్తి చేశారు.

నేడు... సమ్మె, గ్రామీణ బంద్

- రైతుల నెత్తిన నల్ల చట్టాలు...ఉపాధి హామీకి తూట్లు
- కార్మిక చట్టాల రద్దు... లేబర్‌కోడ్‌ల అమలు
- మోడీ పాలనపై సకల జనుల్లో తీవ్రమైన వ్యతిరేకత
- బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలపై తిరుగుబాటు
- జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సమ్మెకు
- సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ బంద్‌కు పిలుపు
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా సన్నద్ధం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్ నిర్వహించనున్నారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా చేపట్టిన సమ్మె, బంద్ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేసేందుకు విస్తృత ప్రచారం నిర్వహించారు. సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట మూడు జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వివిద రూపాల్లో ప్రచారం చేశారు. బీజేపీ ప్రభుత్వపై ఛార్జ్‌షీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికీ వెళ్లి క్యాంపెయిన్ చేశారు. సమ్మె గ్రామీణ బంద్‌లో లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, యువతీయువకులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేందుకు సిద్ధమయ్యారు.

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం

దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేసేందుకు ట్రేడ్ యూనియన్లు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. సీఐటీయూ, ఎఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టీయూ ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిద రూపాల్లో ప్రచారం నిర్వహించారు. పారిశ్రామిక వాడ కార్మికుల సమస్యలు, నాలుగు లేబర్ కోడ్‌ల ప్రమాదం, కనీస వేతనాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి విషయాల్లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వైఫల్యాల గురించి కరపత్రాలు ముద్రించి లక్షలాది మందికి ఇంటింటికీ వెళ్లి పంచారు. అదే విధంగా ఆయా రంగాలైన అంగన్వాడీ, ఆశాలు, మధ్యాహ్న భోజన, హమాలీ, మిషన్ భగీరథ, మున్సిపల్, గ్రామ పంచాయతీ, భవన నిర్మాణ రంగం, ట్రాన్స్‌ఫోర్ట్ రవాణా కార్మికుల వేర్వేరు సమస్యలపై కరపత్రాలు వేసి ప్రచారం చేశారు. వాల్‌పోస్టర్స్ వేశారు. ఆయా కంపెనీల్లో గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. సమ్మె ప్రాధాన్యతను వివరించారు. ఆయా రంగాల వారిగా సమావేశాలు, సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు జరిపారు. వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఐక్య వేదికగా గ్రామీణ ప్రాంతాల్లో బంద్‌ను జయప్రదం చేసేందుకు విస్తృత ప్రచారం చేశారు. మోడీ కార్పొరేట్, మతతత్వ విధానాల గురించి కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడిచి కూలీలకు పని గ్యారంటీ లేకుండా చేసిన విషయాలు, నల్ల చట్టాల వల్ల వ్యవసాయం కార్పొరేటీకరణ చేసు కుట్రలను వివరిస్తూ ఊరూరా ప్రచారం చేశారు. కేవీపీఎస్ సైతం సామాజిక వర్గాలు సమ్మెలో పాల్గొనాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం జరిపి దళితుల మద్దతు కూడగట్టారు. మోడీ పాలనపై తిరుగుబాటు చేస్తూ లక్షలాది మంది కార్మికులు సంతకాల సేకరణలో పాల్గొన్నారు. పటాన్‌చెరు, జిన్నారం, హత్నూర, పుల్కల్, సంగారెడ్డి, సదాశివపేట, కొండాపూర్, జహీరాబాద్, మెదక్, రామాయంపేట, తూప్రాన్, మనోహరబాద్, చేగుంట, చిన్న శంకరంపేట, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, చేర్యాల, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె జయప్రదం కోసం వివిధ రూపాల్లో ప్రచారం, సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా రంగాల్లో సమ్మె నోటీసులు ఇచ్చారు.

హాజరు కానున్న సీఐటీయూ నాయకులు

దేశ వ్యాప్తంగా నిర్వహించే సమ్మె పోరాటంలో పాల్గొనేందుకు సీఐటీయూ రాష్ట్ర నాయకులు రానున్నారు. సంగారెడ్డి కేంద్రంలో జరిగే సమ్మె పోరాట ర్యాలీ, సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర కార్యదర్శి బి. మల్లేశం పాల్గొననున్నారు. పటాన్‌చెరు కేంద్రంలో జరిగే ర్యాలీ, సభకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లిఖార్జున్, సిద్దిపేటలో జరిగే సమ్మె పోరాటంలో రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, మెదక్‌లో జరిగే సమ్మెలో ఎ.మల్లేశం పాల్గొని ప్రసంగించనున్నారు. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లోనూ సమ్మె జయప్రదం చేసేందుకు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు బి.మల్లేశం, జి.సాయిలు, జిల్లా ఆఫీస్ బేరర్స్ నర్సింహ్మారెడ్డి, ఎం.యాదగిరి, పాండురంగారెడ్డి, ప్రవీణ్‌కుమార్, నాగేశ్వర్‌రావు, మహిపాల్, విస్తృతంగా పర్యటించి కార్మికులను సమ్మె పోరాటానికి సన్నద్ధం చేశారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా సమ్మె జయప్రదం కోసం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మహేందర్‌రెడ్డి, బసవరాజ్, ఆఫీస్ బేరర్స్ ఎ.మల్లేశం, నర్సమ్మ, బాలమణి ఆయా రంగాల వారిగా సమావేశాలు నిర్వహించారు. వివిద రూపాల్లో ప్రచార కార్యక్రమాలు చేశారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సమ్మె పోరులో కార్మికులు పాల్గొనేలా సిద్ధం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఎల్లయ్య, గోపాలస్వామి, బాస్కర్, చొప్పరి రవి, స్వామి ఇతర నాయకులు విస్తృతంగా సమ్మె సన్నాహక కార్యక్రమాలు నిర్వహించారు.

మోడీ పాలనపై ప్రతిఘటనా పోరాటం: జి.సాయిలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నరేంద్రమోడీ పదేళ్ల పాలనా వైఫల్యాలను ఎండగడుతూ కార్మిక వర్గం ప్రతిఘటనా పోరాటానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే శుక్రవారం దేశ వ్యాప్తంగా సమ్మె పోరాటం జరగనుంది. సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగంలోని లక్షలాది మంది కార్మికులు సమ్మె పోరాటంలో భాగస్వాములు కానున్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపబడ్డాయి. అధిక ధరల్ని నియంత్రించడంలో మోడీ విఫలమయ్యారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు, హక్కుల్ని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తేవడం వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుంది. పని గంటలు పెంచారు. కనీస వేతనాలు అమలు కావడంలేదు. అంగన్వాడీ,ఆశాలు,మధ్యాహ్న భోజనం, హమాలీ, ఆటో, ట్రాన్స్‌పోర్ట్, గ్రామ పంచాయతీ, మున్సిపల్, మిషన్ భగీరథ, వీఓఎలు, వైద్య,ఆరోగ్యం, విద్య ఇతర శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు,ఉద్యోగులు సమ్మెలో పాల్గొనబోతున్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- అధునాతన సౌకర్యాలతో భరోసా కేంద్రం ఏర్పాటు
- వైద్య, ఆరోగ్య మంత్రి సి. దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ-మెదక్

మహిళా సంక్షేమమే ధేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సి. దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలో మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్లాండ్ ఫార్మ సీఎస్ఆర్ ఫండ్స్ సౌజన్యంతో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన అధునాతన భరోసా కేంద్రం, షీ టీమ్ కార్యాలయాన్ని డీఐజీ రెమా రాజేశ్వరి, ఎమ్మెల్యే రోహిత్ రావు, కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ బాల స్వామితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో శారీరకంగాయ మానసికంగా లైంగికంగా వేధింపులకు, అత్యాచారాలకు గురైన బాధితులకు భరోసా కేంద్రం అండగా నిలుస్తుందన్నారు. 2022 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు 135 కేసులు నమోదయ్యాయన్నారు. వారికి సుమారు రూ. 27 లక్షల పైచిలుకు ఆర్థిక సహాయం చేశామన్నారు. కేసు నమోదయినప్పుడు ఆర్థిక సహాయం చేయాలన్నారు. చివరి జడ్జిమెంట్ వచ్చినప్పుడు సంపూర్ణ ఆర్థిక మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. పోక్సో కేసులో స్వాంతన చేకూర్చడానికి కౌన్సిలింగ్, రిహాబిలేషన్ సెంటర్‌గా పోలీసులు, మానసిక కౌన్సిలింగ్ నిపుణులు ద్వారా బాధిత మహిళలకు అండగా నిలిచేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందన్నారు. మానసిక వేదనకు గురి కాకుండా కాపాడే విధంగా ఈ భరోసా సెంటర్ పనిచేస్తుందన్నారు. భరోసా కేంద్రాలు లేని జిల్లాలో త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. భరోసా కేంద్రంలో మంత్రి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ చందు నాయక్, జిల్లా సంక్షేమాధికారిణి బ్రహ్మాజీ, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సాయం

- కొమురవెల్లి రైల్వే స్టేషన్ శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ- కొమురవెల్లి



బీజేపీ సహకారంతోనే తెలంగాణ రాష్ట్రం అభివద్ధి చెందుతుందని కేంద్ర సంస్కతిక, పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివది శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న అనంతరం కొమురవెల్లి రైల్వే (హాల్ట్) స్టేషన్ నిర్మాణానికి మధ్యప్రదేశ్ సీఎం డా. మోహన్ యాదవ్, రాజ్యసభ సభ్యులు డా. కే. లక్ష్మన్‌తో కలిసి కిషన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నాడు కేంద్రంలో కాంగ్రెస్ సారధ్యంలోని ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైల్వే బడ్జెట్ రూ.250 కోట్లు ఉండగా నేడు బీజేపీ సారధ్యంలోని ప్రభుత్వ హయాంలో తెలంగాణ రైల్వే బడ్జెట్ ను రూ.6 వేల కోట్లకు పెంచినట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైల్వే లైన్ల నిర్మాణం, రైల్వేస్టేషన్ల అధునీకరణ కోసం చర్యలు చేపట్టినట్లు స్పష్టం చేశారు. సికింద్రబాద్ రైల్వేస్టేషన్ రూ.750 కోట్లతో, నాంపల్లి రైల్వేస్టేషన్ రూ.350 కోట్లతో కొమురవెల్లి దర్శనంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రధాని నరేంద్ర మోడీ అదేశాలతో కొమురవెల్లి మల్లన్న పాదాల చెంత రైల్వేస్టేషన్ నిర్మించాలని సంకల్పంచినట్లు తెలిపారు. కొమురవెల్లి కొండ ప్రాంతంలో ఉండటం, రైల్వేస్టేషన్ సాంకేతికంగా సాధ్యం కాదనే చర్చ కొనసాగుతున్న తరుణంలో మల్లన్న భక్తుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అదేశాలతో దక్షిణ మధ్య రైల్వే అధికారులు పున పరిశీలించి ప్రజల అకాంక్షలకు అనుగుణంగా రైల్వేస్టేషన్ నిర్మాణానికి సానుకులత వ్యక్తం చేసినట్లు తెలిపారు. అత్యంత ఆధునిక సౌకర్యాలతో కొమురవెల్లి రైల్వే స్టేషన్ నిర్మించనున్నట్లు తెలిపారు.

మోడీ నేతృత్వంలో రైల్వే అభివృద్ధి

- మధ్యప్రదేశ్ సీఎం డా. మోహన్ యాదవ్

మోడీ నేతత్వంలో భారతీయ రైల్వే లో సమూల మార్పులు చోటు చేసుకుంటున్నట్లు మధ్యప్రదేశ్ సీఎం డా. మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. బుల్లెట్ రైల్, వందే భారత్ వంటి అధునాతన రైళ్లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. దేశ భద్రత, పరిశ్రమల అభివద్ధికి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మన్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న అలయ అభివృద్ధికి నిధులు కేటాయించండి

కొమురవెల్లి ఆలయ అభివద్ధికోసం రూ.100కోట్ల నిధులు కేటాయించాలని ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం డా. మోహన్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు.

కాంగ్రెస్ గూటికి నీలం మధు ముదిరాజ్

- భారీ ర్యాలీగా గాంధీభవన్‌కు
- కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి
- పార్టీ బలోపేతమే నా లక్ష్యం
- ఇందిరమ్మ స్ఫూర్తితో పాలనలో సామాన్యులకు న్యాయం
- ప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా
- నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ - పటాన్‌చెరు



ఇందిరమ్మ స్ఫూర్తితో పాలనలో సామాన్యులకు న్యాయం జరిగేలా ప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తానని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు యువనేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం మండలంలోని చిట్కుల్‌లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో వందలాది కార్లతో గాంధీభవన్‌కు బయలుదేరారు. గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి నీలం మధును సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడానికి అవకాశం కల్పించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ సంక్షేమం అందించే దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ హామీల అమలుకి కషి చేస్తుందన్నారు.ఇందిరమ్మ పాలన అందిస్తామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే దిశగా ముందుకు సాగుతూ ప్రజలందరికీ న్యాయం చేస్తుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ పాలనలో తాను సైతం భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కషి చేస్తానని తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ అధి నాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వానికి సహకరించిన నాయకులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ- కౌడిపల్లి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటంతో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌడిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ముఖ్య అతిదిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజు అని ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ జెడ్పీటీసీ కవిత అమర్ సింగ్, ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సీడీసీ మాజీ చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్, బంజారా ఎంప్లాయిస్ సిడబ్ల్యుసి శంకర్ నాయక్, ఏడి దశరథ్ నాయక్, సీఐ సామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడ్ డాన్సింగ్ నాయక్, యూత్ ఆర్గనైజర్ అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోర్ర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ తారాబాయి, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, హరిచంద్, హంబుర్య, రమేష్ కిషన్ శ్రీనివాస్, విట్టర్ శంకర్, దశరథ్, రాజేష్ పాల్గొన్నారు.

అధ్యక్షా.. ! దుబ్బాకను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-దుబ్బాక



"అధ్యక్షా ...! దుబ్బాక ప్రాంత ప్రజల సౌకర్యం కోసం దుబ్బాకను డివిజన్‌గా ఏర్పాటు చేయాలని" ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఏళ్లుగా దుబ్బాక ప్రజల డిమాండ్ అయిన రెవిన్యూ డివిజన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. దుబ్బాక మున్సిపల్‌లో రూ.10 కోట్ల పనులకు సంబంధించిన టెండర్లు ఆగాయని, వాటిని వెంటనే పునరుద్ధరించి దుబ్బాక అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులను కోరారు. రింగ్ రోడ్డు, ఫోర్ లైన్ ,డ్రైనేజీ ,ఇతర పనుల కోసం ఇదివరకే జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశామని గుర్తు చేశారు. రాజకీయ కోణంలో కాకుండా గతంలో మంజూరైన పనులకు వెంటనే టెండర్లు పిలిచేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రమాదవశత్తు యువరైతు మృతి

నవతెలంగాణ-మిరుదొడ్డి



ప్రమాదవశత్తు యువరైతు మృతి చెందిన సంఘటన అక్బర్ పేట-భూంపల్లి మండలం మోతే గ్రామంలో చోటు చేసుకుంది. బైండ్ల శ్రీకాంత్ ప్రమాదవశాత్తు పొలంలో పడిపోయాడు. గ్రామానికి చెందిన బైండ్ల శ్రీకాంత్ తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్తుండగా కాలు జారి పొలంలో పడిపోయి మరణించాడని ఎస్సై భువనేశ్వర్ తెలిపారు. రాత్రి వ్యవసాయ పొలానికి వెళ్లిన శ్రీకాంత్ తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ లభించ లేదన్నారు. వ్యవసాయ పొలం వద్ద గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలపడంతో శ్రీకాంత్ పొలంలో మరణించినట్లు గుర్తించారు. మృతుని భార్య బాలలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించామని జరిగిందని ఎస్ఐ వెల్లడించారు.

నిబంధనలు పాటించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

- తీవ్ర ఉల్లంఘనలు ఉన్న పరిశ్రమలను మూసి వేయించాలి
- పరిశ్రమకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని డిస్ప్లే రి చేయాలి
- లేబర్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు
- మూడు కంపెనీల మూసివేత
- టి ఎస్ ఐ ఐ సి ఆధ్వర్యంలో రెస్క్యు కమిటీ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి





నవతెలంగాణ - పటాన్‌చెరు

నిబంధనలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పి రూపేష్ తో కలిసి పటాన్చెరు మండలం పాశం మైలారం ఐలా భవనంలో ఐలా ప్రతినిధులు, టి ఎస్ ఐ ఐ సి, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక ,కార్మిక, వైద్య ఆరోగ్య,తదితర శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం రాత్రి సాలిబరీస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ప్రమాదం జరిగినపుడు ఐలా తరపున ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ఆయా శాఖల అధికారులు ఏ విధంగా రెస్పాండ్ అయ్యారు? ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? ప్రమాదం జరగడానికి గల కారణాలేంటి? ఆయా విషయాల పై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఫైర్ సేఫ్టీ మెజర్స్ లేని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న కంపెనీలను మూసివేయాలన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అన్ని కంపెనీలను తనిఖీ చేసి, పూర్తి నివేదికను అందజేయాలన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా లేబర్ గివెన్స్ మెకానిజం ఏర్పాటు చేయాలని, వాటిని కార్మిక, టి ఎస్ ఐఐ సి అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. జడ్ఎం టి ఐఐ సి ఆధ్వర్యంలో ఐలా, అనుబంధ శాఖల అధికారులతో రెస్క్యు కమిటీ ఏర్పాటుచేసి, ఎవరెవరు ఏం చేయాలన్న విధులను పేర్కొనాలని సూచించారు. సంబంధిత కమిటీ అన్ని పరిశ్రమలను తనిఖీ చేసి ఫైర్ సేఫ్టీ తదితర నిబంధనలు పాటిస్తున్నాయా లేదా పరిశీలించాలని, నిబంధనల ఉల్లంఘిస్తున్న పరిశ్రమలను మూసివేయాలన్నారు. పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలను, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, భవన సెట్ బ్యాక్, కార్మిక సంక్షేమం కు తీసుకుంటున్న వివరాలు, అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన కంపెనీ యజమాని, అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్లను కంపెనీ ముందు, ఆఫీస్ గోడపై డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాపర్టీ టాక్స్ కట్టని కంపెనీలను మూసి వేయించాలని, ట్యాక్స్ కట్టిన తర్వాతే ఓపెన్ చేయాలని టి ఎస్ ఐఐ సి అధికారులకు సూచించారు. ఆయా పరిశ్రమలు పిసిబి నిబంధనల మేరకు పనిచేసేలా చూడాలని, ప్రజల ప్రాణాలకు హాని కల్పించే విధంగా ఉల్లంఘనలు జరుగుతున్న వాటిపై చర్యలు తీసుకోవాలని పి సి బి అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తున్న పరిశ్రమల యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. లైసెన్సు అన్నింటిని చెక్ చేయాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలపై అవగాహన కల్పించాలని సంబంధిత అధికా రికి సూచించారు. అంతకుముందు కలెక్టర్ ,ఎస్పీ, ఆయా అధికారులబృందం మంగళవారం రాత్రి ప్రమాదం జరిగిన సాలిబరీస్ పరిశ్రమను పరిశీలించారు. వైటాల్, వెంకల్ కెమికల్ ఫ్యాక్టరీ,అరబిందో పరిశ్రమలను తనిఖీ చేశారు. అరబిందో పరిశ్రమలో ఫైర్ సేఫ్టీ నిబంధనలకు సంబంధించి సర్ ప్రైజ్ మాక్ డ్రిల్ చేయించి పరిశీలించారు. నిబంధనల ఉల్లంఘనలు గమనించిన పరిశ్రమలపై తక్షణమే పిసిబి ,రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశించారు. పరిశ్రమ కాలుష్యం చెరువులోకి వదులుతున్న సంబంధిత కంపెనీ పై చర్యలు తీసుకోవాలని పి సి బి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్, రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్, ఆయా అనుబంధ శాఖల అధికారులు, ఐలా ప్రతినిధులు, పటాన్చెరు డి.ఎస్.పి, పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

- పేదలను కొట్టి పెద్దలకు పెడుతున్న మోడీ ప్రభుత్వం
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జరుగు సమ్మెను, గ్రామీణ బందును విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా సీఐటీయూ అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య కార్మికులకు ప్రజానీకానికి రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలో వ్యాపారులకు కరపత్రాల పంపిణీ చేస్తూ బందుకు సహకరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి చేసే శ్రామికులను నష్టం చేస్తూ , కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను మారుస్తూ, పేదలకు కార్మికులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను , రాయితీలను రద్దు చేస్తూ వివిధ రూపాలలో పన్నుల భారం పెంచుతూ, పెట్టుబడిదారులకు రుణాలు చేయడం, సబ్సిడీలు కల్పిస్తూ 15 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందన్నారు. రైతులకు స్వామినాథన్ సిఫారసులు అమలు చేయడం లేదన్నారు. కార్మిక కోడలను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు కాపాడాలని, ప్రైవేటీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు కార్మికులు రైతులు ఉపాధి కూలీల కోసం జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంధువు ప్రయాణికం పాల్గొనాలని కోరారు.

సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయండి



నవతెలంగాణ -పుల్కల్

నేడు జరిగే కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలన్నారు. కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు అశోక్, సీఐటీయూ నాయకులు మైపాల్ నర్సింలు, సత్యనారాయణ ,సాయిలు, మల్లేశం పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి



- జోగిపేట సీఐ అనిల్‌కుమార్

నవతెలంగాణ-జోగిపేట

పోలీస్‌స్టేషన్‌లో పరిశుభ్రత పాటించాలని జోగిపేట సీఐ అనిల్‌కుమార్ అన్నారు. జోగిపేట పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. స్టేషన్‌లోని అన్ని గదులను, పరిసరాలను పరిశీలించారు. విజిటర్స్ వాహనాలను ఎక్కడ నిలపాలి? స్టేషన్ సిబ్బంది వాహనాల పార్కింగ్ స్థలాల విషయంలో కూడా ఎస్ఐ అరుణ్‌కుమార్‌కు సీఐ పలు సూచనలు చేశారు. పాత సీఐ కార్యాలయాన్ని దేనికి ఉపయోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ముందు ఎలాంటి వాహనాలను నిలపనీయకుండా చూడాలన్నారు. విజిటర్స్ వెయిటింగ్ ప్రాంతంలో కుర్చీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టేషన్‌కు పిటిషన్ ఇవ్వడానికి వచ్చే వారికి అసౌకర్యం కల్పించకూడదని సూచించారు. ఏఎస్ఐ గౌస్, సిబ్బంది ఉన్నారు.

నేటి దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు



నవతెలంగాణ-సంగారెడ్డి

దేశ వ్యాప్తంగా నిర్వహించే సమ్మె గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు కోరారు. గురువారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ జయప్రదం కోసం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రాంతాలు గ్రామీణ బంద్ ఉన్నందున జిల్లాలో పారిశ్రామిక ప్రాంతంలోని కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెను జయప్రదం చేయాలని గ్రామీణ ప్రాంతంలోని రైతులు కూలీలు గ్రామీణ బంద్ లో పాల్గొని కార్మిక ప్రజావ్యతిరేక మోడీకి గుణపాఠం చెప్పాలని కోరారు. నేటి దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ లో కార్మికులు రైతులు ఉపాధి కూలీలు ప్రజలు పెద్ద ఎత్తున గ్రామాల్లో నిరసన తెలియజేస్తూ మోడీకి దిమ్మ తిరిగే విధంగా లక్షలాదిమందితో ప్రదర్శనలు నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి నాయకులు ఆసిఫ్, కొండల్ రెడ్డి, అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి

- వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొలను రవిందర్ రెడ్డి లు గురువారం బొల్లారం లో పలు వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.సాయి బాబ ఆలయం లో సాయి కుమార్ జయశ్రీ , కేబీఆర్ కాలనీ లో హరికృష్ణ వివాహాలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోహన్ గుప్త,ధన్ రాజు, మాధవ్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం వెలవెల

- ప్రత్యేక అధికారులు డుమ్మా
- జూనియర్ అసిస్టెంట్ల పెత్తనంపై ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడి ఆగ్రహం
- సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

మూడు నెలలకు ఒకసారి ప్రజా సమస్యల్ని చర్చించేందుకు నిర్వహిస్తున్న సర్వ సభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నర్సింలు ఎంపీడీవో రత్న ప్రభాను నిలదీశారు. గురువారము మండల రైతు వేదిక భవనంలో ఎంపీపీ ప్రతిలి కృష్ణవేణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేసవి కాలం ముంచుకొస్తున్నందున గ్రామాలలో విద్యుత్ అంతరాయము అధిక మొత్తములో జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలను ఎవరితో చెప్పుకోవాలి విద్యుత్ అధికారులు సమావేశానికి రాకపో వడం ఏమిటని సమావేశం రోజే సాకులు చెప్పి తప్పించుకోవడము అధికారులకు పరిపాటిగా మారిందన్నారు. మండలంలోని గౌతాపూర్ నుండి గొర్రెకల్ వరకు మట్టి రోడ్డు వేసేందుకు కోటి 30 లక్షలు మంజూరు అయిందన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల కోసం రెండు కోట్లా 60 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. 21 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నప్పటికీ కేవలం సమావేశానికి పది మంది కంటే తక్కువ హాజరు కావడం సమావేశంలో చర్చనీయంశమైందన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ల పెత్తనం కొనసాగుతుందని ప్రజాప్రతినిధులకు గౌరవమే లేదన్నారు. దేవునూరు గ్రామానికి చెందిన వ్యక్తికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి ఫారము ఆరు నెలలు దాటిన అప్రూల్ చేయకపోవడం లబ్దిదారులను కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం ఎంతవరకు సమంజసం అని తాసిల్దార్ శ్రీనివాసును నర్సింలు ప్రశ్నించారు. కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహిళలు జవాబు దారితనంగా పనిచేయడం లేదన్నారు. ఆదాయ ధృపత్రానికి రేషన్ కార్డును జతచేయమనడంతో పదేళ్లగా రేషన్ కార్డులు పొందని వాళ్ళు, కుటుంబ పెద్దల నుండి వేరుపడి జీవనము కొనసాగిస్తున్న వారు ఆదాయ ధృవ్రత్రానికి రేషన్ కార్డు ఎక్కడి నుండి తెచ్చి జత చేస్తారని నిలదీశారు. జూనియర్ అసిస్టెంట్లు తమ పనితీరును మార్చుకోకపోతే ఆందోళన చేపట్టడానికి అయినా వెనుకాడేది లేదన్నారు. అనంతరము పదవి కాలం పూర్తి చేసుకున్న సర్పంచులకు ఎంపీపీ ప్రతి కృష్ణవేణి నరసింహులు ఆధ్వర్యంలో శాలువులతో సన్మానించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన ఎంపీడీవో అశోక్ మెదక్ జిల్లా చిలిపిచెడ్‌మండలం నుండి బదిలీపై వచ్చి నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రత్నప్రభకు శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్రి అపర్ణ. ఎంపీఓ యూసుబ్. వ్యవసాయ శాఖ. స్త్రీ శిశు సంక్షేమ. ప్రాథమిక ఆరోగ్య వైద్యులు. మిషన్ భగీరథ. ఆర్డబ్ల్యూఎస్. విద్యాశాఖ. పశువైద్యశాల. ఐకెపి. పంచాయతీ రాజ్. ఇరిగేషన్ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

నేడు జరిగే సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్
- దేశ వ్యాప్త సమ్మె పోస్టర్ విడుదల



నవతెలంగాణ -నారాయణఖేడ్ రూరల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఆధ్వర్యంలో 16న జరిగే సమ్మె గ్రామీణ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ సీఐటీయూ మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ కోరారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా అతిమేల మాణిక్‌లి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలైనా కార్మికులు, రైతులు, ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. అచ్చేదిన్ ఆయాగా మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం నేటికీ ఏం చేయలేకపోయిందన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, పేద కుటుంబానికి రూ.15 లక్షల రూపాయలు అకౌంట్‌లో జమ చేస్తాం, ధరలు తగ్గిస్తాం అని హామీ ఇచ్చి పది సంవత్సరాలైనా నేటికీ వాటికి అతి గతి లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులను కార్పోరేట్ల పని చేసిందన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల మీద దాడి చేసి నాలుగు లేబర్ కోడ్ తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేసిందని విమర్శించారు. రైతాంగానికి ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం రైతులను మోసం చేసి నల్ల చట్టాలు తీస్తే చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు పోరాటం చేసి మోడీ మెడల్వంచన చరిత్ర రైతాంగానికి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతంలో పేదలను ఆదుకోవడం కోసం యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి చట్టాన్ని తెస్తే మోడీ ప్రభుత్వం చట్టాన్ని నిర్వర్యం చేస్తూ కూలీలకు ఉపాధి లేకుండా నిధులు తగ్గించి వ్యవసాయ కూలీల పుట్టగొడుతుందన్నారు ధరలు విపరీతంగా పెంచి మధ్యతరగతి ఉద్యోగులను ప్రజలను నడ్డి విడిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన రోజులు దగ్గరలో ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక కర్షక రైతు సంఘాలు ఐక్యంగా ఉద్యమించి మోడీకి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రాంతం కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లో రైతులు కూలీలు గ్రామీణ బంద్ నిర్వహించి ఎక్కడికక్కడ దిగ్బంధం చేసి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబురావు, సతీష్,అరుణ్,పవన్,రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మాణిక్యం, స్వామి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి



నవతెలంగాణ - రామచంద్రాపురం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలలో రాణించాలని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డి కోరారు. ఫిబ్రవరి 16వ తేదీ నుండి 19వరకు సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెం లో జరిగే 33వ సబ్-జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుని గురువారం కార్పొరేటర్ అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్వంత నిధులతో జిల్లా జట్టుకి టి.షర్ట్స్, షుఉస్ పంపిణీ చేశారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, ఈ ప్రాంతానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షులు పరమేశ్ యాదవ్, సంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముక్తార్ జానీ ,మాజీ అధ్యక్షులు ఎల్లయ్య, నారాయణ గౌడ్, రాకేష్, శ్యామ్ పాల్గొన్నారు.

విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను సవరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో విద్యా రంగాన్ని కించ పరిచే విధంగా 7.75 శాతం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాల నుండి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, యూనివర్సిటీ విద్యార్థులకు ఫెలోషిప్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్య సంస్థల్లో మౌలిక సదుపాయలకు ఈ బడ్జెట్ సరిపోదన్నారు. బీసీ మైనార్టీ గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటికి సొంత భవనాల నిర్మాణం కోసం ఏమాత్రం బడ్జెట్ సరిపోదన్నారు. ఆరు నెలల నుండి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు రాక ఇబ్బందులు పడుతూ నాణ్యమైన ఆహారం పెట్టడం లేదన్నారు. దీంతో విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ంకాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి విద్యాభివద్ధి కోసం విద్యా రంగానికి సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేష్ మల్లేష్, నరసింహులు, రాములు తదితరులు పాల్గొన్నారు

సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నీలం మధు



నవతెలంగాణ-పటాన్ చెరు

కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించి ఘనంగా సత్కరించారు. నీలం మధు చేరికను రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా సైనికునిగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడతామని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి రాహుల్ గాంధీ కి బహుమానంగా ఇస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి,మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రోహిన్ రెడ్డి, రఘువీర్ పాల్గొన్నారు.

శానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుంచి తొలగించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని అదనపు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుంచి తొలగించకపోతే నేటి నుంచి విధులు బహిష్కరిస్తామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి హెచ్చరించారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి మున్సిపల్ లో అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా తొలగిస్తూ వారి స్థానంలో సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబు సొంత బామ్మర్ది కుటుంబ సభ్యులను నల్గొండ నుంచి తీసుకొచ్చి ఇక్కడ ఉద్యోగం ఇస్తూ కొంతమంది కార్మికులను తొలగించడం చాలా దారుణమని అన్నారు. ఉద్యోగాలు పోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు రోడ్డుపాలయ్యారని గత వారం రోజుల నుండి పోరాటం చేస్తుంటే ప్రభుత్వ మాత్రం ఇప్పటివరకు ఆయన పైన చర్య తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని అలాగే అదనపు సానిటరీ ఇన్స్పెక్టర్ విజయబాబుని ఉద్యోగం నుంచి తొలగించకపోతే నేటి నుంచి వీధులు బహిష్కరిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ప్రభువు, కిరణ్, అనిల్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనే ప్రగతికి సోపానం

- అను స్పెక్ట్రా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ అనువ్రత్ శర్మ



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫార్మాస్యూటికల్ రంగంలో పరిశోధన ఆవశ్యకత పెరిగిందని, శోధనే పురోగతికి మైలురాయిగా మారిందని అను స్పెక్ట్రా కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ అనుప్రీత్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'నర్చరింగ్ రీసెర్చ్' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఫార్మాస్యూటికల్, కెమికల్ పరిశ్రమలలో విద్య, పరిశోధనా అవకాశాలు, వాటి ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. చాలా ఫార్మా ఉద్యోగాలకు వ్యక్తులు బ్యాచిలర్ డిగ్రీ నుంచి పీహెచ్ డీ వరకు నిర్దిష్ట స్థాయి అర్హత, పరిశోధనా ఉత్సాహాన్ని కలిగి ఉండాలన్నారు.ఫార్మాస్యూటికల్ రంగంలో ఒక బలమైన పరిశోధన పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి తన ఉపన్యాసం ఎంతో దోహదపడుతుందంటూ, సపేరే- ఆడే.. అంటే డేరింగ్ టు కాన్సెప్ట్ గురించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులను ప్రోత్సహించడానికి, నిగూఢమైన పరిశోధనా ప్రపంచంలోని రహస్యాలను ఛేదించడంలో తనవంతు తోడ్పాటునందించారు. పరిశోధనలకు విద్య, నైతిక విలువల బలమైన పునాది అవసరమని, ఇవన్నీ గీతం వంటి విద్యా సంస్థల కోర్సుల బోధనా సమయంలోనే పెంపొందిస్తారని చెప్పారు. విద్యార్థుల ప్రశ్నలకు సందర్భోచిత జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకు మార్, అతిథికి ఘనస్వాగతం పలికి, విద్యార్థులు, అధ్యా పకులతో ఆయన విశేష అనుభవాలను పంచుకున్నందు కు సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గటడి శ్రీకాంత్ వందన సమర్పణతో ఈ ఉపన్యాస కార్యక్రమం ముగిసింది.

సమ్మె, గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి



నవతెలంగాణ- సదాశివపేట: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా , రాజ్యాంగ హక్కులు కాపాడాలని, కార్మిక హక్కులు ఉండాలని జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ కోరారు. గురువారం సదాశివపేట పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు . దేశ సంపదను కొద్దిమంది బడా పెట్టుబడుదారులకు దారాదత్తం చేయడం సిగ్గుచేటు అన్నారు. సంపద సృష్టించే కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. రాజ్యాంగ హక్కులు మొత్తం కాలర్ వస్తున్నారు దేశంలో మత ప్రాతిపదికన రాజకీయాలు చేయాలని బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. దేశవ్యాప్త సమ్మెలో గ్రామీణ భారత్ బంద్‌లో అత్యధిక మంది పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఏసొబ్ , రైతు సంఘం మండల కార్యదర్శి టి. భూషణం, సీఐటీయూ నాయకులు రమేష్ గౌడ్, శ్రీనివాస్, మైబలి ,రాజు నర్సింలు గౌడ్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జహీరాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా మూల్గి మల్లికార్జున్



నవతెలంగాణ-జహీరాబాద్

రాబోయే పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన ముల్గీ మల్లికార్జున్‌ను నియమిస్తూ అధిష్టానమని ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. గురువారంమల్లికార్జున్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి కట్ట పెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకుంటామని అన్నారు.ఈ అవకాశం ఇచ్చిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ , రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది , నేషనల్ కోఆర్డినేటర్ మహేష్ దేశముఖ్ , పార్లమెంట్ నాయకులు ఉజ్వల్ రెడ్డి , మాజీ మంత్రివర్యులు డాక్టర్ జె గీత రెడ్డి , మాజీ మంత్రివర్యులు అసెంబ్లీ చీఫ్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కోఆర్డినేటర్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి, నల్ల ప్రతాప్ రెడ్డి, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు.

మెడికల్ ఎంప్లాయి యూనియన్ డైరీని ఆవిష్కరించిన డాక్టర్ గాయత్రీ దేవ



నవతెలంగాణ-సంగారెడ్డి

పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయి యూనియన్ ఐ ఎన్ టి యు సి- 3194 సంగారెడ్డి జిల్లా యూనియన్ డైరీని డీఎంహెచ్ఓ డాక్టర్ గాయత్రీదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెను ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. యూనియన్ డైరీ ఆవిష్కరన అనంతరం జిల్లాలోని ఉద్యోగుల సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుండయ్య, జిల్లా కార్యదర్శి ఈర్న బాస్కర్ రావు, మరియు యునియన్ నాయకులు రవికుమార్, సయ్యద్ యాదుల్లా, లక్ష్మీనారాయణ శ్రీనివాస్, ముంతాజ్ అలి, స్వరూప, వినోద, సువర్ణ, బాలతేరిసా. విశ్వాస్ కుమార్, జట్ల. భాస్కర్ ,మల్లేశం, రాజెందర్ రెడ్డి, బసంత్ రావు ప్రబాకర్,నరసిములు, మహేష్, చందర్ నాయక్, రాములు, ఇమ్రాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ ఎమ్మెల్యే నివాసంలో సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించారు. అనంతరం భోగ్బాండా కార్యక్రమం నిర్వహించిన అనంతరం డీసీసీ జనరల్ సెక్రెటరీ పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సేవలాల్ అనుసరించిన పద్ధతుల్ని అనుసరించాలని గిరిజన సోదరులకు పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ 285 జయంతి సందర్భంగా గిరిజన సోదరులతో కలిసి భూగ్బాండా నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సేవాలాల్ మహారాజ్ గిరిజనులకే కాకుండా యావత్ మానవాళికి మంచి మనబడికగా నడవాలని అవసరమైతే ఇతరులకు సహాయం చేయాలని ప్రతి ఒక్కరూ భక్తి భావాలను పెంపొందించుకోవాలని సేవలల్ మహారాజ్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రరామచందర్ చౌహన్, గిరిధర్ చౌహన్, సర్దార్ పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

నారాయణఖేడ్ మండలంలో వివిధ గ్రామాలలో సేవాలాల్ జయంతి నిర్వహించడం జరిగింది. తాండవ ల్లో పండగ వాతావరణం సేవాలాల్ జయంతి నిర్వహించారు పీర్ల తండా లో బంజారా సేవాలాల్ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సేవాలాల్ సంగం మండల అధ్యక్షులు కర్ర రమేష్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన సోదరులకు సెలవు దినం ప్రకటించి ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు సేవలాల్ జయంతిని సేవాలాల్ కషిని ప్రభుత్వం గుర్తించడం చాలా నీకు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్ల తాండ ఈరోజు సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజు బహిరంగ సభ ర్యాలీతో పాటు తండావాసులు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేష్, ఉపసర్పంచ్ ఓంకార్, బాబు నాయక్, కార్బరీ హరి సింగ్, శంకర రాథోడ్, పాండు నాయక్, రవి నాయక్, తండావాసులు అందరూ కలిసి శివలాల్ మహారాజ్ జయంతి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కోసం పాటుపడాలి

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్



నవతెలంగాణ-జోగిపేట: అంబేద్కర్ ఆశయాలను, సందేశాలను సమాజానికి చాటి చెప్పేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సంగారెడ్డి జిల్లా ఆల్ ఇడియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ లు అన్నారు. గురువారం జోగిపేటలో అందోల్, పట్టణ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటాలు చేయాలన్నారు. ప్రజా సమస్యల పైన ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అందోల్ మండల అధ్యక్షునిగా జోగ్యాల రాజు, ఉపాధ్యక్షులుగా పెండ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అమరేందర్, జోగిపేట పట్టణ అధ్యక్షునిగా భుజంగారావు, ఉపాధ్యక్షులుగా మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ, సభ్యులుగా నవీన్, పెంటయ్య వరప్రసాద్ , అనిల్, దుర్గేశ్లను ఎన్నుకున్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



బీజేపీ మతతత్వ ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిద్దాం
సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ
నవతెలంగాణ-మెదక్

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాల స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని, కనీస వేతనాలు నిర్ణయించే హక్కును కాలరాసిందన్నారు. కాంట్రాక్టు లేబర్ విధానం ద్వారా శ్రమ దోపిడీ చేస్తుందని, స్కీం వర్కర్లకు వేతనాలు కాకుండా పారితోషికాలు, గౌరవ వేతనాలు పేరుతో పని చేయించుకున్నారని తెలిపారు. కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ, కాంట్రాక్టు, ట్రాన్స్ పోర్ట్, అసంఘటిత రంగం భవన నిర్మాణ రంగం, హమాలీ, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఉపాధి హామీ పథకం కార్మికులు ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు, గ్రామ పంచాయితీ సిబ్బంది, మున్సిపల్, ప్రభుత్వ సంస్థలలో పనిచేసే సిబ్బంది, మెడికల్ హెల్త్‌లో పనిచేసే అన్ని కేటగిరీల సిబ్బంది తప్పకుండా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా ఎంపీడీవోకు వీడ్కోలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో జగదీశ్వర్ చారికి వీడ్కోలు ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించి శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగదీశ్వర్ చారి మాట్లాడుతూ పదవిలో సహకరించిన తోటిసిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాములు, ఎంపీఓ రాజేందర్, మాజీ సర్పంచులు అమర సేన రెడ్డి, నరసింహారెడ్డి, మిషన్ భగీరథీ బిక్షపతి, ఏఈ శరత్, ఆయా గ్రామాల కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకం సద్వినియోగం చేసుకోవాలి



సబ్ ఇంజనీర్ స్వామి
నవతెలంగాణ-నిజాంపేట

గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిజాంపేట విద్యుత్ సబ్ ఇంజనీర్ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద విద్యుత్ అధికారులు గురువారం గృహ జ్యోతి పథకం లబ్ధిదారుల నుంచి వివరాలను సేకరించారు. లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్, అప్డేట్ చేసుకోవాలని స్వామి సూచించారు. ఇప్పటికీ నిజాంపేట గ్రామంలో 630 మంది గృహ జ్యోతి పథకం కింద అప్డేట్ చేసుకున్నారని తెలిపారు. ఇంకా 200 మంది అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ మునిరాజు, సంజీవ్, లైన్మెన్ రమేష్, శివ, రఘు, తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్‌తో పూరిగుడిసె దగ్ధం



నవతెలంగాణ-రామాయంపేట

విద్యుత్ షాక్‌తో మంటలు చెలరేగి పూరి గుడిసె దగ్ధమైన ఘటన మండల పరిధిలోని క్యాతియాలలో జరిగింది. గ్రామానికి చెందిన గడ్డం రాజయ్యకు చెందిన పూరి గుడిసె విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఘటన స్థలానికి అగ్ని మాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ. 10 వేల నగదు, రెండు క్వింటాళ్ల బియ్యం, ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. నిరుపేద కుటుంబానికి చెందిన రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కల్వకుంట బచ్చు రాజు పల్లి గ్రామాలలో గ్రామసభలు



నవతెలంగాణ- నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట్ల, బచ్చు రాజు పల్లి, గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామ సభలలో గ్రామంలోని వివిధ శాఖల అధికారులు పంచాయతీ సెక్రెటరీలు గ్రామ స్పెషల్ ఆఫీసర్ మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత ఏడు రోజులుగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాల కింద చేపట్టిన పనులు గ్రామంలో ఎటువంటి గంజాయి మత్తు పదార్థాలు వాడకుండా తడి చెత్త పొడి చెత్త అవగాహన కల్పిస్తూ కల్వకుంట గ్రామాన్ని నాన్ ప్లాస్టిక్ విలేజ్ గా తీర్చిదిద్దాలని, వచ్చేది వేసవికాలం కాబట్టి గ్రామంలో ఎటువంటి త్రాగునీటి ఇబ్బంది లేకుండా చేయడానికి కొన్ని ప్రణాళికలు రూపొందిస్తూ ప్రత్యేక గ్రామసభలో తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట గ్రామ కార్యదర్శి కవిత బచ్చు రాజు పల్లి సెక్రటరీ యాదవ లక్ష్మి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో బోరు వేయించిన ఎమ్మెల్యే..



నవతెలంగాణ-మెదక్

వేసవికాలంలో నీటి సమస్య నెలకొనకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మెదక్ పట్టణంలోని ఎండివై కాలనీలో ఎమ్ఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గురువారం బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య లేకుండా ముందస్తుగా బోర్ వేయించిన ఎమ్మెల్యేకు, ఎమ్ఎస్ఎస్ఓ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బోర్ వెంచడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్ రణదివే, ఉపాధ్యక్షులు నవీన్ గౌడ్, రాజయ్య, గోపాల్, కోశాధికారి భూపతి గౌడ్, కమిటీ సభ్యులు తొడంగుల మాణిక్యం, దత్తాత్రేయ కులకర్ణి, నరసింహారావు, మురళి, సంతోష్, వినయ్, ప్రభాకర్ రెడ్డి, బేతయ్య, సాయి, హరిత, రమాదేవి, ప్రేమ్ కుమార్, సాగర్, సాయి బాబా, ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

కర్రయ్య జ్ఞాపకార్థం పారిశుధ్య కార్మికులకు సన్మానం



నవ తెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన పగల కర్రయ్య సర్పంచిగా కొనసాగుతూ కరోనాతో మృతి చెందారు. కర్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కుటుంబ సభ్యుల సహకారంతో గ్రామ పారిశుద్ధ కార్మికులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ స్పెషల్ అధికారి శరత్ గ్రామ కార్యదర్శి సబిత హాజరై మాట్లాడుతూ కర్రయ్య సర్పంచిగా విధులు నిర్వహించి గ్రామాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. అనంతరం స్పెషల్ అధికారి శరత్ కార్యదర్శి సవితను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల, గ్రామ కారాబర్ శ్రీనివాస్ రెడ్డి, దుబాసి సంజీవ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, పరిశుద్ధ కార్మికులు ఎల్లవ్వ, పోశవ్వ, లక్ష్మి, జమున, ఎల్లయ్య, ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చల్మెడ దేవస్థానం కమిటీ చైర్మన్‌గా అక్కపల్లి రామ్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

చల్మెడ గ్రామ తిరుమల స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా అక్కపల్లి రామ్‌రెడ్డిని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు నియమించారు. డైరెక్టర్లుగా 8 మందిని నియమించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామ్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రకటించినందుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుమల స్వామి ఆలయ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని అన్నారు

నిరుపేద జంటకు వివాహం

నవ తెలంగాణ- రామాయంపేట : నిరుపేద జంటకు శ్రీ శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ నాగభూషణ చారి చేతుల మీదుగా వివాహం జరిపించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రతిఖంటం పద్మిని- నర్సింహారాజు కుమారుడు రాఘవేంద్ర రాజు, ప్రతిఖంటం గంగమని- కిషన్ రాజ్‌ల కుమార్తె రేణుకల వివాహం రామాయంపేట పట్టణంలోని శ్రీ భవాని శంకర క్షేత్రం వద్ద జరిపించారు. పెళ్లికి సంబంధించిన అన్ని ఖర్చులు తానే భరించినట్టుగా నాగభూషణం చారి తెలిపారు. నిరుపేదల పిల్లలకు, తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు తమ ట్రస్టు ద్వారా పూర్తి ఖర్చులు భరించి పెళ్లి జరిపిస్తామని వారు తెలిపారు. వివరాలకు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గోల్పర్తి క్రాస్ రోడ్ వద్ద ఉన్న శ్రీ భవాని శంకర అన్నదాన క్షేత్రం వద్ద సంప్రదించాలని వారు తెలిపారు.

ఘనంగా షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నార్సింగి : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవులు మాట్లాడుతూ షబ్బీర్ అలీ ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో కల కాలం జీవించాలని భగవంతుణ్ణి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్

కలెక్టర్ రాజర్షి షా, జిల్లా అదనపు కలెక్టర్ రమేష్
నవతెలంగాణ-మెదక్



బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కలెక్టర్ రాజర్షి షా, జిల్లా అదనపు కలెక్టర్ రమేష్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్కొన్నారు. గురువారం సేవలాల్ జయంతిని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని ద్వారక మీరా కాలనీలో ప్రభుత్వం బంజారా భవనం కోసం కేటాయించిన స్థలంలో నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కరణ వాది అని, తన అద్వితీయ బోధనలతో బంజారాలను సన్మార్గంలో పయనింప జేసిన మహానుభావుడని కొనియాడారు. ఆధ్యాత్మిక మార్గంలోనే కాకుండా బంజారాల హక్కుల కోసం నిజాం, మైసూర్ పాలకులకు వ్యతిరేకంగా 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సేవాలాల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. లిపిలేని బంజారాల భాషకు ఒక రీతిని సమకూర్చింది సేవాలాల్ మహారాజేనని, ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు విలక్షణమైన దుస్తులు ఆభరణాలతో లంబాడాలు తమ సంస్కృతిని కాపాడుకున్నారంటే సేవాలాల్ మహారాజ్ కృషి ఫలితమేనని తెలిపారు. హింస పాపమని మత్తు ధూమపానం శాపమని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్ సమాజానికి ఆదర్శ పురుషుడిగా సేవాలాల్ మహరాజ్ నిలిచారని కొనియాడారు. బంజారా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా మైన్స్ అధికారి జయరాజు, ఎస్సీ ఎస్టీ అభివద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు







నవ తెలంగాణ-కౌడిపల్లి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు గురువారం కౌడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటంతో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌడిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజు అని ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజు నాయక్ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సి డి సి మాజీ చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్ బంజారా ఎంప్లాయిస్ సిడబ్ల్యుసి శంకర్ నాయక్, ఏడి దశరథ్ నాయక్ ,సీఐ సామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడ్ డాన్సింగ్ నాయక్, యూత్ ఆర్గనైజర్ అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోర్ర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, తాసిల్దార్ ఆంజనేయులు ,ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ తారాబాయి, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, హరిచంద్, హంబుర్య రమేష్ కిషన్ శ్రీనివాస్, విట్టర్ శంకర్, దశరథ్, రాజేష్, వివిధ గ్రామాల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నార్సింగి

మండలం లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు మంగ్యా మహారాజ్, చందర్ మహారాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద తాండా నుంచి మండల కేంద్రానికి సాంప్రదాయిక పద్ధతులలో కార్యక్రమాలు చేస్తూ భారీర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో భోగ్ భండార్ నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి సంత్ సేవా లాల్, జగదాంబ మాత ల జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పెద్ద తాండా కు ర్యాలీగా, సాంప్రదాయిక, సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ తిరిగి బయలుదేరారు. తదనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించి జయంతి ఉత్సవాన్ని ముగించారు. ఈ సందర్భంగా పెద్ద తాండా కు చెందిన బిక్యా నాయక్, వసురాం నాయక్, బాషా నాయక్, సోమ్లా నాయక్ లు మాట్లాడారు. ఉత్సవాలలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎంపిపి సబిత రవీందర్, జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, టీజేఎస్ జిల్లా నాయకుడు కొండాపురం బాల రాజ్ గౌడ్ లకు, తదితర నాయకులకు, అధికారులకు, భారీ ఎత్తున పాల్గొన్న మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, పెద్ద తాండా తాజా మాజీ సర్పంచ్ క్షత్రియ నాయక్, జప్తి శివనూర్ తాజా మాజీ సర్పంచ్ షేక్ షరీఫ్, మాజీ ఉప సర్పంచ్ రుక్ముద్దీన్, నార్సింగి మాజీ ఉప సర్పంచ్ యోగి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా బీసీ ఉపాధ్యక్షుడు కేశవులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేష్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రామాయంపేట

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం మండల పరిధిలోని ఝాన్సీ లింగాపూర్ పంచాయతీ సదాశివ్‌నగర్ తండాలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. సేవాలాల్ మహారాజు చేసిన కృషిని వారు కొనియాడారు.

నీతి న్యాయం ధర్మమార్గంలో నడుచుకోవాలి



ముంగి ఆశ్రమ లక్ష్మీ పీఠాధిపతి
నవతెలంగాణ -పాపన్నపేట

ప్రతీ బంజారా నాయకులు సేవా లాల్ చూపిన మార్గంలో నడుచుకోవాలని, హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయటానికి మహానుభావుడు సంత్ సేవాలాల్ మహరాజ్ కృషి చేశారని ముంగి ఆశ్రమ లక్ష్మీపీఠాధిపతి ముంగి అన్నారు. మండల పరిజిధిలోని గురువారం ఆశ్రమంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా పలు పూజ కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ వచ్చిన స్థలమని పేర్కొన్నారు. వచ్చే సంవత్సరం నాటికి సాంభయమ్మ మాత ఆలయాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. చరణ్ మహరాజ్ మాట్లాడుతూ ప్రతీ గిరిజనులు ఐక్యంగా ఉండి సమాజ సేవకు పాటు పడాలన్నారు. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు గుడికి సహాయ సహాయ సహకారాలందించిన విష్యయాన్ని గిరిజనులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాపన్నపేట, టేక్మాల్ మండలాల అధ్యక్షులు పూల్ సింగ్, ప్రధాన కార్యదర్శి కేతావత్ సక, ఉపాధ్యక్షుకులు, సలహా దారులు రమేష్ చౌహన్, జి. సంతోష్, కోశాధికారి పానుగోత్ శ్రీను, మీడియా కో-ఆర్డినేటర్ హరిలాల్, సభ్యులు మెట్టుగడ్డ మాజీ సర్పంచ్ కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సెవ్యానాయక్, తులస్య,విట్టల్, సేవాలాల్,నాయకులు హీరాలాల్, సర్దార్, శంకర్, విట్టల్, మహిళా అధ్యక్షురాలు అశ్వినిబాయి, ఉపాధ్యక్షురాలు సక్కు బాయు, తదితరులు పాల్గొన్నారు.

శివాజీని స్ఫూర్తిగా తీసుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి

మరాఠా యోధుడు శివాజీ మహారాజ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు. మండల పరిధిలోని భీం రావు పల్లి గ్రామంలో యూత్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని గురువారం రఘునందన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ అతి కొద్ది మంది సైన్యంతో గెరిల్లా యుద్ధ రీతిలో పోరాటం చేసి, అఖండ భారత సామ్రాజ్యాన్ని స్థాపించిన మహానుభావుడు శివాజీ అని కొనియాడారు. హిందూ ధర్మం కోసం, తన తల్లి జీజా బాయి ఇచ్చిన మాట కోసం అనుక్షణం పోరాడిన మరాఠా యోధుడు శివాజీ మహారాజ్ అని, ఆయన విగ్రహాలను భారత దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. యువత శివాజీని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాల్లో ముందు ఉండాలని అనుక్షణం లక్ష్యం వైపే దూసుకుని వెళ్లాలని సూచించారు. రఘునందన్ రావు ను గ్రామ నాయకులు యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతల భూపాల్, మాజీ ఎంపీపీ పాండు, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, బాలచందర్, మాజీ ఎంపీటీసీ హరి శంకర్, నియోజకవర్గ కో కన్వీనర్, గోవింద్ కష్ణ, మాజీ వార్డు సభ్యులు బోయినీ భూషణం, రెడ్డి పల్లి సొసైటీ డైరెక్టర్ గర్జల కుమార్, గ్రామ యువకులు సంతోష్, బిక్షపతి, నరసింహులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు పోసుకుంటున్న బీజేపీ ప్రభుత్వం



రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి
నవతెలంగాణ-మెదక్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులపై కన్నెర చేయడమే కాకుండా చిత్రహింసలు పెడుతూ రైతుల ఉసురుపోసుకుంటుందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ న్యాయ్ యాత్రలో భాగంగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే స్వామినాథన్ కమిటీ సిఫారసుపై మొట్టమొదటి సంతకం చేస్తామని రాహుల్ గాంధీ తెల్పడం రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించు కుందన్నారు. బీజేపి ప్రభుత్వం చిన్నసన్నకార రైతులను పట్టించు కోవడంలో విఫలమయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ బిజెపి పార్టీతో రహస్య ఒప్పందాలు చేసుకోని రైతులను నట్టేట ముంచారన్నారు. క్వింటాలుకు కాంగ్రెస్ పార్టీ రూ. 500 బోనస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతులపై జరిపిన దాడులకు నిరసనగా కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌లో కిసాన్ సెల్ పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపిపి చందనా ప్రశాంత్ రెడ్డి, మెదక్ పట్టణ అధ్యక్షులు గూడూరి అంజనేయులు, మెదక్ మండల అధ్యక్షులు శంకర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మోల్సాబ్, బొజ్జ పవన్, దాయర రవి, శ్రీనివాస్ చౌదరి, నాగిరెడ్డి, అక్బర్, సూపి లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గోన్నారు.

అక్కన్నపేటలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు

నవతెలంగాణ-రామాయంపేట : ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చేరేగిన ఘటన మండల పరిధిలోని అక్కన్నపేట గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన ఎరుకలి మైసమ్మ అనే మహిళ ఇంట్లో టీ చేసుకుంటున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు బయటకు వచ్చాయి. స్థానికంగా ఉంటున్న యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమార్ సాగర్ విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకొని సిలిండర్‌ను బయటకు తీసుకొచ్చాడు. అనంతరం ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు..

చిరుత దాడిలో రెండు దూడలకు తీవ్ర గాయాలు





కొల్చారం మండలం వెంకటాపూర్‌లో ఘటన
భయం గుప్పెట్లో ప్రజలు
నవతెలంగాణ-కొల్చారం

చిరుత దాడిలో రెండు లేగ దూడలు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం రాత్రి కొల్చారం మండలం వెంకటాపూర్ శివారులో జరిగింది. గ్రామ శివాలోని డక్కన్ చెరువు సమీపంలో ఉన్న గ్రామానికి చెందిన ఏల్లయోళ్ళ వెంకటేశం పశువుల పాకలో ఉన్న దూడల మీద చిరుత దాడి చేయడంతో రెండు లేగ దూడలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయమై గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు తెలపడంతో గ్రామానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు చిరుత సందర్శించిన ఆనవాళ్లను గుర్తించి పంచనామ నిర్వహించారు. గతంలో కూడా వెంకటాపూర్ శివారులోనే మేకల మందపై చిరుత దాడి చేయడంతో సుమారు 30 మేకలు మృతి చెందిన సందర్భాలున్నాయని గ్రామస్థులు తెలిపారు. దీంతో భయం గుప్పిట్లో జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అటవీ శాఖ అధికారులు త్వరితగతిన చిరుతపులిని పట్టుకునేందుకు బోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ బీట్ అధికారులు శ్రీలత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకల్లో మైనంపల్లి



నవతెలంగాణ-నిజాంపేట : మండల వ్యాప్తంగా గురువారం సేవాలాల్ 285 జయంతి వేడుకలను బంజారా సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా అన్ని తండాలలోని గిరిజన సోదరులు కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మహిళలు డ్యాన్సులు చేస్తూ ఆట పాటలతో సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు జడ్చర్ తండాలో గల సేవాలాల్ మహారాజ్ ఆలయంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. చల్మెడ తిరుమల స్వామి కళ్యాణ మహోత్సవం పత్రికను ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి అందజేశారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు మాట్లాడుతూ తన ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవయే తన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్రావు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెంకటేష్ గౌడ్, చెప్పెట ముత్యపు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రెడ్డి, విప్లవ కుమార్, నసీరుద్దీన్,మారుతి,వినోద్ కుమార్,సేనాపతి, రమేష్ కుమార్, బంజారా నాయకులు మహారాజ్, రవీందర్, నస్కల్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-రామాయంపేట

అయ్యప్ప దేవాలయంలో దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో 3వ రోజు గణపతి పూజ, పుణ్యా వచనం, మూల మంత్ర హెూమం, కలశ పూజా, అఖండ దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం ఘటాభిషేకం, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE Prl DISTRICT JUDGE AT:SANGAREDDY
I.A.NO 2354 of 2023
IN
S.R.No. 4499 of 2023

Between:-
Sri Chilakammari Gopal & other
...Petitioners/Appellants
AND
The Thasildar/Mandal Revenue Officer & other
...Respondents/Respondents

To
All Concerns

Take notice that, the above Petition have filed the present petition as Declaration of Legal Heirs of the deceased Chilkammari Janardhan Chary and to his estate. The Hon,ble Cour hasd ordered substituted service of Notice by way of Paper Publication. Therefore, if any one having any objection can appear before the Hon'ble Court either in person or through advocate on 28-02-2024 at 10.30 a.m., with out fail other wise the case will be herd and decided on merits

//BY ORDER OF THE COURT//
(M.MURALI KRISHNA,
ADVOCATE
G-16,.Fashion apartments,St.No.5
Marred pally,
Secundrabad

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శుక్రవారం | 16 ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి రవి మాట్లాడుతూ సమాజంలోని మూఢచారాలను అరికట్టాలని, జంతుబలి నిషేధాన్ని పాటించాలని, బంజారా తెగలను బలోపేతం చేసేందుకు సంత్ సేవాలాల్ పాటుపడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీ.సర్వేశ్వర్ రెడ్డి ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.కవిత, కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, మధు, పరశురాములు, సాగర్, శ్రీధర్, స్వప్న, పద్మలత, శ్యామ్, చంద్రమోహన్, అనుష, సంపత్, రేవతి, కళాశాల సిబ్బంది స్వప్న మనోహర్ పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బానోతు రాజన్న ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నమూనా పరీక్ష గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి వచ్చే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. పరిక్షలో విద్యార్థిని విద్యార్థుల నుంచి విశేషమైన స్పందన లభించింది. కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. జీవితంలో ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. పరీక్షల నిర్వహణ కళాశాల సిబ్బంది బరిగల మోహన్ దాస్, ఏర్పుల దాస్, చాంది కుమారి శ్రీనివాస్ శ్రీధర్, రాజు, పివిఎస్ చారి, వాడకట్టు శ్రీనివాస్, సతీష్, స్వామి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో గ్రామాలను విలీనం చేయలేం

- మల్లన్న సాగర్ పరిధిలోని సర్పంచులు
- మల్లన్న సాగర్ పేరిట మండలం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- గజ్వేల్

తమ గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయలేమని ఇప్పటికే గ్రామాలు, వ్యవసాయ భూములు, బంధుత్వాలు, గ్రామాల సాంప్రదాయం, మానవ సంబంధాలు కోల్పోయి రోడ్డున పడ్డామని మున్సిపల్‌లో విలీనం చేస్తే మరింత భారం అవుతుందని గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ సర్పంచులు అభిప్రాయాలను 'నవతెలంగాణ'తో చెప్పారు. తమ గ్రామాలన్నీ ఒక మండలంగా ఏర్పాటు చేసి అందులో గ్రామపంచాయతీ కొనసాగించాలని అవసరమైతే గజ్వేల్ అర్బన్ మండలాన్ని ఏర్పాటు చేయాలని లేదా మల్లన్న సాగర్ పేరిట కొత్త మండలం ఏర్పాటు చేయాలని వారు కోరారు. తమకు రావలసిన బెనిఫిట్స్ ఇంకా పూర్తి స్థాయిలో రాలేదని తాము గ్రామాలు ముంపునకు గురవుతున్న సమయంలోనే తమ గ్రామాలను గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయకూడదని పది సంవత్సరాలపాటు గ్రామపంచాయతీలుగా కొనసాగించాలని అప్పటి అధికార దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించినట్లు గుర్తు చేశారు. అంతే కాకుండా గత తెలంగాణ ప్రభుత్వంలో మంత్రులకు అందించినట్లు వారు చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా తమకు వచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలని మల్లన్న సాగర్ పరిధిలోని ఉన్న గ్రామ పంచాయతీలను యధావిధంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రజాపాలన, ప్రజా దర్బార్లో వినతి పత్రాల అందించినట్లు వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దృష్టి కూడా తీసుకుపోయి వినతి పత్రాలు అందించినట్లు వారు తెలిపారు. చాలామంది నిర్వాసితులకు ప్యాకేజీలు బెనిఫిట్స్ ఇంకా అందలేదని ఇంకా కొందరికి ప్లాట్లు కేటాయించాలని వారు అభిప్రాయాలు తెలిపారు. పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ లుగా కొనసాగుతామని సర్పంచులు చెప్పుకొచ్చారు. గతంలో కలెక్టర్‌గా పని చేసిన వెంకట్రామిరెడ్డి కూడా గతంలోని గ్రామాలు ఖాళీ చేసి ముందు ఈ విషయాన్ని ఆయనకు చెప్పుకొచ్చామన్నారు. దీనికి ఆయన గతంలోనే గ్రామాల సర్పంచుల అభిప్రాయానికి కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చిన వారు గుర్తు చేశారు. ప్రస్తుతం గజ్వేల్ పట్టణంలో ఆర్ అండ్ ఆర్ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయని, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాలేదన్నారు. చాలా గ్రామాల్లో స్మశాన వాటికలు కూడా నిర్మించలేదన్నారు. ఒకే స్మశాన వాటిక ఉండటం వల్ల అది ఇండ్ల మధ్య ఉందని సర్పంచ్‌లు తెలిపారు. మల్లన్న సాగర్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఉన్న ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామసర్పంచ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీగానే కొనసాగుతామని గత ప్రభుత్వానికి ఇప్పుడు ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందించామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో విలీనం చేస్తే నష్టపోతామన్నారు. మిడి మానేరు నిర్మాణం జరిగినప్పుడు గ్రామాలు పోయినప్పుడు తిరిగి గ్రామపంచాయతీలుగా ఉంచినట్లు ఆయన చెప్పారు. వేములవాడ పరిధిలో గ్రామాలను తీసుకపోయినప్పటికీ యధా విధంగా గ్రామపంచాయతీలను కొనసాగించినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో 3500 జనాభా ఉండగా 29 వందల ఓట్లు ఉన్నాయని ఆయన చెప్పారు.

విలీనం అవసరం లేదు

లక్ష్మాపూర్ సర్పంచ్ స్వామి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో విలీనం అవసరం లేదని గ్రామపంచాయతీగానే కొనసాగుతామని ఆయన అన్నారు. గజ్వేల్ అర్బన్ మండలంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని అవి అన్ని పరిష్కారం కావాలంటే కొన్ని దశాబ్దాలుగా గ్రామపంచాయతీ ఉండాలని కోరారు. గ్రామంలో మొత్తం 700 జనాభా ఉండగా 600 ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

విలీనం చేస్తే బెనిఫిట్స్ రావు

పల్లె పహాడ్ సర్పంచ్ గుగులోతు చిన్న రజిత గోవిందు

గజ్వేల్‌లో విలీనం చేస్తే తమకు వచ్చే ప్యాకేజీలు, బెనిఫిట్స్ రాకుండా పోతాయి. మరికొంత కాలం గ్రామపంచాయతీలుగా ఉండాలన్నారు. గ్రామంలో 3200 జనాభా ఉండగా సుమారు 1960 ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

విలీనం అవసరం లేదు

వేముల గట్టు సర్పంచ్ బాలయ్య ఎల్లమ్

గ్రామంలో ఐదు వేల జనాభా ఉందని 3000 పైగా ఓట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ఇప్పట్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో విలీనం అవసరం లేదని గ్రామపంచాయతీగా కొనసాగుతాము. గజ్వేల్ అర్బన్ మండలం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గ్రామపంచాయతీలుగా ఉంటేనే స్థానిక సమస్యలు పరిష్కారమవుతాయని మున్సిపాలిటీలో విలీనం చేస్తే పన్నుల భారం మోయలేమన్నారు. గ్రామపంచాయతీలుగా ఉండాలని ప్రజా దర్బార్ లో కూడా వినతి పత్రాలు ఇచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. 10 సంవత్సరాల పాటు గ్రామ పంచాయతీలు ఉండాలని ఆయన అన్నారు.



పంచాయతీగానే కొనసాగాలి

ఎర్రవల్లి సర్పంచ్ ఆకారం బాలమణి రాములు

గ్రామపంచాయతీగానే కొనసాగుతామని గతంలోనే ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకుపోయాము. గ్రామంలో 5000 జనాభా ఉందని మూడు వేల మంది ఓటర్లు ఉన్నారని ఆయన చెప్పారు. నిర్వాసితులను నష్టాల్లో ఉన్నామని గజ్వేల్ మున్సిపల్‌లో విలీనం అయితే మరిన్ని సమస్యలు వస్తాయి.

పూర్తి స్థాయిలో న్యాయం చేయాలి

గ్రామంలో 2000 జనాభా ఉందని 900 ఓట్లు ఉన్నట్లు ఆయన చెప్పారు. పది సంవత్సరాలపాటు గ్రామపంచాయతీలో కొనసాగాలి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో తమకు న్యాయం చేయాలి. తమ గ్రామాలన్నీ కలిపి నూతన మండలం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

బ్రాహ్మణ బంజేరుపల్లి సర్పంచి మద్దూరి రాము

పంచాయతీగానే ఉండాలి

సింగారం సర్పంచి రాజయ్య

గ్రామంలో 2000 జనాభా ఉందని 800పైగా ఓట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఉండాలి. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయి, వాటిని పరిష్కరించాలి. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో విలీనం చేస్తే ఇంటి ట్యాక్స్‌లు, ఇతర భారం పడుతుంది. స్థానికంగా గ్రామపంచాయతీ ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి.

నేటి సమ్మె, భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే దేశవ్యాప్త సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. బుధవారం సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయినా కార్మికులు ఉద్యోగులు రైతులు కూలీలు ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు. అచ్చేదిన్ మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత నినాదాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నేటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు అకౌంట్‌లో జమ చేస్తామని అనేక మాయ మాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారు తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర స్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గించి పేదలను అభివృద్ధి చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల పేరుతో విభజనలు తీసుకువచ్చి ఐక్యతను దెబ్బతీస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంవత్సరం పాటు సాగు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి సాగు చట్టాలను రైతులు రద్దు చేయించారని ఆ సందర్భంగా రైతాంగానికి అనేక హామీలు ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మికుల ఉద్యోగుల ప్రయోజనాలను తాకట్టుపెట్టి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడుదారుల కొమ్ముకాస్తున్నారన్నారు. 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి ,రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, నాయకులు రెడ్డమైన అరవింద్, కొండం సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్‌లో మహిళా రక్షణ చట్టాలపై అవగాహన

- చదివే వయసులో చెడు ఆలోచనలు రానివ్వద్దు
- గర్ల్స్ జూనియర్ కాలేజీలో విద్యార్థినిలకు అవగాహన
- గజ్వేల్ ఏసీపీ ఏ.బాలాజీ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మహిళా రక్షణ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ ఏసిపి ఏ. బాలాజీ అన్నారు. గురువారం ఎడ్యుకేషనల్ హబ్ గర్ల్స్ జూనియర్ కాలేజీలో విద్యార్థినీలకు రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించారు. సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాల గురించి అవగాహన కల్పించామన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదన్నారు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దన్నారు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలని, చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారేనన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి విద్యార్థులకు వివరించామన్నారు. సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాల గురించి తెలిపారు. డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి వివరించారు. సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, తొగుట సిఐ లతీఫ్ గజ్వేల్ షీటీమ్ బృందం, కాలేజ్ ప్రిన్సిపల్ శశికళ, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ సిబ్బంది శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్ల శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్ల మహేష్, రామచంద్రారెడ్డి. పాల్గొన్నారు.



సకల సౌకర్యాలతో కంప్యూటర్ ల్యాబ్

- రూ.50లక్షలతో సిద్దిపేట గర్ల్స్ హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చొరవతో డిజిటల్ విద్యా బోధన



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కృషితో విద్యా రంగంలో విరాజిల్లుతుంది. ఇప్పటికే పట్టణంలోని ఇందిరా నగర్ ప్రభుత్వ పాఠశాల గత ప్రభుత్వంలో హరీశ్ రావు చొరవతో నాట్కో వారి సౌజన్యంతో డిజిటల్ బోధన, కంప్యూటర్ ల్యాబ్‌తో కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దారు. అదే తరహాలో మల్టి పర్పస్ హైస్కూల్, గర్ల్స్ హై స్కూల్‌లను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం గర్ల్స్ హై స్కూల్‌లో హరీశ్ రావు కృషి, చొరవతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్, ఇంగ్లిష్ మీడియం విద్యార్థుల కు డిజిటల్ బోధనకు 8 క్లాస్ రూమ్స్‌లో 8 స్క్రీన్‌లు ఏర్పాటు చేశారు. దాదాపు రూ 50లక్షల సి ఎస్ ఆర్ నిధులతో 21కంప్యూటర్స్ తో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు అయింది. పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించనున్నారు.

హరీశ్ రావుకు కృతజ్ఞతలు

మా పాఠశాలను ఒక కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తూ, కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకి విద్యార్థులు, ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు. ఒక అన్నలా, ఒక తండ్రిలా మాకు అన్ని రకాల విద్యను ప్రోత్సహిస్తు, పేద విద్యార్థుల్లో వెలుగులు నింపుతున్న ఎమ్మెల్యే కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు

మొగిపురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-తొగుట

వరి పంటలో మొగిపురుగు నివారణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పేట గ్రామంలో వరి పంట పొలాలు సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వరి పొలాల ములలో మొగి పురుగు ఉధృతి పరిశీలించినట్లు తెలిపారు. మొగి పురుగు నివారణకు తొలి దశలో క్లోరనట్రా నీలి ప్రోల్ 0.4 గుళికలు ఎకరాకు 4 కేజీలు, లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 4 గ్రా. గుళికలు ఎకరాకు 8 కిలోలు వాడాలని సూచించారు. లేదంటే ఫైప్రోనిల్ గుళికలు 6 కేజీలు, కట్ప హైడ్రోక్లోరిదే 50% ఎస్పీ అనె మందుని ఎకరాకు 400 గ్రాములు, క్లోరనెరనిని ప్రోల్ 18.5 ఎస్ సి మందుని 60 ఎం ఎల్ ఎకరాకు, ఎసిఫేట్ 400 గ్రాములు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేల్పుల స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, రైతులు కుమ్మరి స్వామి ఉన్నారు.



స్పెషల్ ఆఫీసర్లతో గ్రామసభలు

- ఎంపీఓ శ్రీనివాసరావును సన్మానించిన గ్రామస్తులు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు మండల అధికారులను స్పెషల్ అధికారులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సిద్దిపేట అర్బన్ మండలంలోని ఆయా గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్లుగా వచ్చిన అధికారులతో గురువారం అర్బన్ మండలంలోని పొన్నాల, మిట్టపల్లి, ఏన్సాన్పల్లి, బొగ్గులోనిబండ, ఎల్లుపల్లి గ్రామాలలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లు గ్రామస్తులతో మమేకమై గ్రామంలో ఉన్న సమస్యల పైన చర్చించి భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి కావలసిన సలహాలను సూచనలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హల్ది వాగులోకి నీళ్లను విడుదల చేయాలి

- శాసనమండలిలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి




నవతెలంగాణ-గజ్వేల్

రైతుల పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, హల్ది వాగులోకి నీళ్లను విడుదల చేయాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గురువారం శాసనమండలిలో కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు నీరు విడుదల చేయరా అని ఆయన ప్రశ్నించారు. కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి కెనాల్ నుంచి హల్ది వాగులోకి రైతుల పంటలకు సాగునీరు విడుదల చేసినప్పుడు రైతులు సంతోషపడతారన్నారు. హల్దివాగులో నీళ్లను వదలడం ద్వారా వర్గల్ మండలంలోని పెద్ద చెరువు సాకారం అంబర్పేట కాను చెరువుల నుంచి నాచారం నింపుకొని తూప్రాన్ , మాసాయిపేట, వెల్దుర్తి చిన్న శంకరంపేట్ కొల్చారం, మీదుగా నీళ్ల మంజీరాలోకి వెళ్తాయన్నారు. లక్షలాదికరాలకు సాగునీరు అందుతుందన్నారు. సరైన సమయంలో నీళ్లను వదలక పోతే పంటలు ఎండిపోతాయన్నారు. హల్ది వాగులో నీళ్లను వదలడం ద్వారా గజ్వేల్ మెదక్ జుక్కల్, బాన్సువాడ నర్సాపూర్ వర్గాలను రైతులకు సాగునీరును ఈ హల్దీవాగ్ ద్వారా ఇవ్వచ్చున్నారు. దీనిపై స్పందించిన మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీరు అందించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోతామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఇన్స్పైర్ అవార్డ్స్‌కు ఎంపికైన రవీంద్ర స్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక రవీంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎం.వైష్ణవి, ఏ.శ్రీ శివ చరణ్‌లు ఇన్స్పైర్ అవార్డ్స్ 2023-24కు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఇ.హరి కిషన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల నుంచి విద్యార్థులు ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.

గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని 16 గ్రామాలలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం తాజా మాజీ పాలక వర్గాలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

ఎంపీడీవోను కలసిన అఫ్జరోద్దీన్



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎంపీడీవోగా అఫ్జరోద్దీన్ బుధవారం భాద్యతలు చేపట్టారు. గురువారం పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువతో సన్మానించారు. ఎంపీడీవోను కలసిన వారిలో నాయకులు నర్సింలు, క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, తదితరులున్నారు.

ఏసీపీని కలసిన తాజా మాజీ సర్పంచ్



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ ఏసీపీగా బాలాజీ బాధ్యతలు చేపట్టారు. గురువారం మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చాన్ని అందజేసి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాకం స్వామి, తదితరులున్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-దుబ్బాక

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దుబ్బాక మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మహంకాళి దేవాలయంలో జరుగుతున్న ఏడవ వార్షికోత్సవ వేడుకలకు రఘునందన్ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్న సంతర్పణలో పాల్గొన్నారు.ఆయన వెంట రెడ్డి సంఘం నాయకులు, బీజేపీ నాయకులు బాలేష్ గౌడ్,సుభాష్ రెడ్డి,ప్రవీణ్ కుమార్ పలువురున్నారు.

నర్మెట కేజీబీవీలో వైద్య శిబిరం



నవతెలంగాణ-నంగునూరు

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని నంగునూరు మండల విద్యాధికారి తగరెడ్డి దేశిరెడ్డి కోరారు. గురువారం నంగునూరు మండల పరిధిలోని నర్మెట కేజీబీవీలో సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఉచితంగా అందిస్తున్న వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే హాస్పటల్లో అందిస్తున్న వైద్య సేవలను పీఆర్వో పర్శరాములు వివరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ, సురభి హాస్పిటల్ మర్కెటింగ్ ఇంచార్జీ చరణ్, డి. రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంజారాలను గత ప్రభుత్వం గుర్తించింది



నవతెలంగాణ-గజ్వేల్

బంజారాలను గత ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధిని సాధించేందుకు కృషి చేసిందని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ ఒంటేరుప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలో మల్లన్నసాగర్ కాలనీలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పోడు భూములకు అవకాశాలు కల్పించి కొన్నిచోట్ల పట్టాలు కూడా ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. బ్రిటిష్, నైజాంలాంటి పాలనను ఆయన ఎదిరించినట్టు తెలిపారు.

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నగరంతండా గ్రామంలో బంజారా సోదరులు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. ఈ వేడుకలకు మాజీ ఎఫ్‌డిసి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో బంజారా సోదరులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి



నవతెలంగాణ -నంగునూరు

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎడీఏ, గ్రామ ప్రత్యేకాధికారి పద్మ ప్రభాకర్ రావులు సూచించారు. గురువారం నంగునూరు మండలం నంగునూరు, వెంకటాపూర్ గ్రామపంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు స్పెషల్ ఆఫీసర్ అధ్యక్షతన నిర్వహించారు. నంగునూరు పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, గ్రామస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామసభకు హాజరయ్యారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధిలైట్ల నిర్వహణ, ఉపాధి హామీ పనులు పలు అభివృద్ధి అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ఈ నెల 2 నుంచి 14 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించిన సంగతి తెలిసిందే. ప్రతిభ కనబరిచిన పారిశుద్ధ్య కార్మికులకు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సన్మానించారు.

మల్లన్న సాగర్ లో సేవాలాల్ జయంతి



నవతెలంగాణ-గజ్వేల్
గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో బంజారా తెగకు చెందినవారు గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో సంత్ సద్గురు సేవాలాల్ మహారాజు 285వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ జెడ్పీటీసీ మల్లేశం హాజరై మాట్లాడుతూ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఒక మానస పుత్రుడు ఆధ్యాత్మిక సేవలో బంజారా ప్రజలను ఎంతగానో మంచి మార్గంలో నడిపించినటువంటి గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ బాలాజీ , తోట సీఐ లతీఫ్, గజ్వేల్ సీఐ సైదా ఎమ్మార్వో ఆర్డీవో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేద యువతి వివాహానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-దుబ్బాక
పేద యువతీ పెళ్లికి ఆర్థిక సాయాన్ని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. అవధూత సద్గురు శ్రీ స్వామి సమర్థ మహారాజ్. దుబ్బాక మండల పరిధిలోని పెద్దచీకోడు గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు బండ భారతి -లింగం ల కుమార్తె నిఖిల వివాహానికి గురువారం స్వామి సమర్థ మహారాజ్ తన సేవకుల ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆశ్రమ సేవకులు రాఘవేందర్ మాట్లాడుతూ స్వామి సమర్థ మహారాజ్ వారు దుబ్బాక పరిసర ప్రాంతాల్లో ఎంతోమంది పేదలకు కుల మతాలకతీతంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని, అలాగే పురాతన దేవాలయాలు, కుల సంఘాల భవనాలకు ధన, వస్తు రూపేనా సాయాన్ని అందజేస్తున్నారని చెప్పారు. ఆశ్రమ సేవకులు ప్రవీణ్ గౌడ్, ఆకాష్ తదితనేలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-కోహెడ
మండలంలోని శనిగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహించిన ఎండీ నజీర్ ఇటీవల మృతి చెందగా గురువారం ఎస్సెస్సీ 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబ సభ్యులకు క్వింటల్ బియ్యం, రూ.2500 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో నజీర్ అందరితో మంచిపేరు సంపాధించుకున్నారని గుర్తు చేశారు. వారి కుటుంబం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 2001 ఎస్సెస్సీ బ్యాచ్ చిన్ననాటి మిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఏసీపీ బాలాజీని కలిసిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ ఏసీపిగా ఎసీపీగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీని సీపీఐఎం గజ్వేల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్లయ్య మాట్లాడుతూ గజ్వేల్లో నెలకొన్న ప్రజా సమస్యలు, భూమి, కార్మికుల తదితర సమస్యల పరిష్కారం కోసం పార్టీగా పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం నాయకులు రంగారెడ్డి అహ్మద్, వెంకటచారి ఉన్నారు.

ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు తప్పనిసరి

నవతెలంగాణ-దుబ్బాక
ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఇంగ్లీష్ ప్రాక్టికల్స్, 19న పర్యావరణ విద్యా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ.లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు హాజరు కాని యెడల వార్షిక ఫలితాల్లో ఫెయిల్ అయినట్లుగా పరిగణించబడుతుందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రతీ విద్యార్థి ఈ పరీక్షల్ని తప్పని సరిగా రాయాలని ప్రకటనలో పేర్కొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం



నవతెలంగాణ-మద్దూరు
మద్దూరు మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సోమిశెట్టి రామ్ మోహన్, మద్దూరు స్పెషల్ అధికారిగా రావడంతో మద్దూరు ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి. అంగన్వాడీ టీచర్లు భాగ్యమ్మ, యాకమ్మ, దుర్గలత, మౌనిక, ఆశా కార్యకర్తలు ఎల్లవ్వ మంజుల, శోభ ఉన్నారు

దుద్దెడ పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల వితరణ



నవతెలంగాణ-కొండపాక
కొండపాక మండలం దుద్దెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు కిరణ్మయి తన మనవడి అన్నప్రాసన సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కొరకు ప్లేట్లు బహుకరించారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రంగనాయకుల గుడికి లక్ష రూపాయల విరాళం



నవతెలంగాణ-జగదేవపూర్
జగదేవ్పూర్ గ్రామంలో గల శ్రీ రంగనాయకుల స్వామి వారి ఆలయ రథశాల నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన జీడిపల్లి వినోద్ రెడ్డి లు లక్ష నూట పదహారు రూపాయలు రూపాయలు గురువారం విరాళం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపాదనలో ఎంతో కొంత ఆధ్యాత్మిక కోసం ఖర్చు చేయడం మంచిదని తెలిపారు. అనంతరం స్థానికులు ఆయనకు శాలువతో గణ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మరియు స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా ప్రసన్న రాణి



నవతెలంగాణ-సిద్దిపేట
సిద్దిపేట మున్సిపాలిటీ కమిషనర్ గా ప్రసన్న రాణి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేటలో కమిషనర్ గా పని చేసిన సంపత్ కుమార్ నల్గొండకు బదిలీపై వెళ్లారు. కాగా నూతన కమిషనర్ గా వచ్చిన ప్రసన్న రాణి మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సుని మర్యాదపూర్వకంగా కలిశారు. అంతకు ముందు పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు స్వీకరించారు.

సాంఘిక దురాచారాలపై అవగాహన



నవతెలంగాణ-వర్గల్
మండలంలోని అంబర్ పెట్, శాకారం గ్రామాల్లో వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యమాన్ని నిర్వహించినట్లు గ్రామ ప్రత్యేక అధికారిని శేషశయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించి సామాజిక దురచారాలు పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తరువాత గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు నాగరాజు, మౌనిక గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి అందరూ సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం జోగులాంబ జిల్లా అలంపూర్ మున్సిపల్ నుండి గజ్వేల్ కు బదిలీ పై వచ్చి ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని ప్రజలు సహకరించాలన్నారు. పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 16 న జరుగు సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణపురం లక్ష్మణ్, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఈదారి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి శశిధర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేసి పెట్టుబడుదారి కార్పొరేట్ శక్తులకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా చట్టాలు మార్పు చేసిందన్నారు. పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందన్నారు. పని గంటల చట్టం, కనీస వేతన చట్టం, ఇలాంటి వాటి స్థానంలో పని గంటలు పెంచుతూ 10, 12 గంటలు రోజు పని చేయాలని, కనీస వేతనం 170 ఉండాలని చట్టాలు మార్పు చేసిందన్నారు. వీటి ఫలితంగా కార్మిక వర్గానికి తినడానికి తిండి గింజలు లేకుండా పోతుందన్నారు. మరోవైపు నిత్యసర వస్తువుల సరుకుల ధరలను నాలుగు రేట్లు పెంచిందన్నారు. వీటి ఫలితంగా కార్మిక వర్గం రోడ్డున పడాల్సి వచ్చిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదురుకోవడానికి గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బెక్కంటి సంపత్, బీఆర్‌టియూ నాయకులు శ్రీనివాస్, శోభన్, హెచ్ఎంఎస్ నాయకులు మదసు రాములు పాల్గొన్నారు.



సమయానుకూలంగా వ్యవహరిస్తే ఒత్తిడిని జయించవచ్చు

- ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస నిపుణులు మంద జనార్ధన్

నవతెలంగాణ-బెజ్జంకి
సమయానుకూలంగా వ్యవహరిస్తే మానసిక ఒత్తిడిని జయించవచ్చునని ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యక్తిత్వ వికాస నిపుణులు మంద జనార్ధన్ తెలిపారు. గురువారం స్వేరోస్ నెట్ వర్క్ జిల్లా అధ్యక్షుడు ఉప్పులేటి బాబు అధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ, బాలికల, బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు మంద జనార్ధన్ అవగాహన కల్పించారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి జయించడం, సమాజంలో పేరు ప్రఖ్యాతులు గడించే విధానం, పదవ తరగతి తర్వాత ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడే విద్యా కోర్సులపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో తమవంతుగా సమాజ సేవలో బాగాస్వాములవ్వాలని సూచించా రు. అనంతరం స్వేరోస్ నెట్ వర్క్ అధ్వర్యంలో ఆదర్శ,బాలికల, బాలుర ప్రభుత్వోన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి మంద జనార్ధన్ కు శాలువా కప్పి ఘనంగ సన్మానించారు.





గ్రామాల్లో అనుమానితులు కనబడితే సమాచారం ఇవ్వండి

- ఎస్సై పరశురాం

నవతెలంగాణ-మిరుదొడ్డి : గ్రామాల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానితులుగా కనబడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై పరశురాం అన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే నేరుగా పోలీస్ స్టేషన్కు రావాలన్నారు. మధ్య వర్తులను నమ్మి ఇబ్బందులకు గురి వద్దన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి లేదంటే బ్యాంక్ వివరాలను అడిగితే చెప్పవద్దని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.



దుబ్బాకను స్వచ్ఛ పురపాలికగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-దుబ్బాక
మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది, ప్రజల సహకారంతో దుబ్బాక పురపాలికను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబెట్టి స్వచ్ఛ పురపాలికగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్ స్పష్టం చేశారు.నిజామాబాద్ జిల్లా బాన్సువాడ మునిసిపల్ కమిషనర్‌గా పని చేసిన ఆయన దుబ్బాకకు బదిలీపై వచ్చారు. గురువారం దుబ్బాక నూతన మున్సిపల్ కమిషనర్‌గా రమేష్ కుమార్ బాధ్యతల్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్‌లో నెలకొన్న సమస్యల్ని కమిషనర్ కు వివరించారు. కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, యేసు రెడ్డి, శ్రీరామ్ నరేందర్, ఇస్తారీగల్ల మల్లేష్, మంద శ్రీనివాస్, బాలరాజు పలువురున్నారు.



చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా రమేష్

నవతెలంగాణ-చేర్యాల
చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా తన్నీరు రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన జి.రాజేంద్ర కుమార్ నిజామాబాద్ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనంగా బదిలీ పై వెళ్లారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ ను చేర్యాల మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ చేర్యాల పట్టణ అభివృద్ధి తోపాటు ఇంటింటికి త్రాగునీటి సరఫరా, శానిటేషన్ పనులను మెరుగు పరుస్తామని ,దీనికి ప్రజల సహకారం కూడా అవసరమని తెలిపారు. ఇంటి,నల్లా పన్నులు, ట్రేడ్ లైసెన్సులు, బిల్డింగ్ పర్మిషన్స్ తీసుకొని పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కమిషనర్ ను మున్సిపల్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



కబ్జాకు గురైన భూమిని కాపాడిన గ్రామస్తులు

నవతెలంగాణ-కొండపాక
కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని ఎంపీటీసీ యాదగిరి ఆధ్వర్యంలో గ్రామస్తులు కాపాడి స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని 1061 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది ఈ విషయాన్ని తహసిల్దార్ ఆర్డీవోలకు గ్రామస్తులు సమాచారం అందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బంది కబ్జా నుంచి భూమిని కాపాడలేకపోయారు. చేసేది ఏమి లేక గురువారం గ్రామస్తులు మట్టి భూమిని స్వాధీనం చేసుకుని గ్రామ అవసరాల నిమిత్తం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుకు కేటాయించాలని ప్రతిపాదించారు. అధికారులు ఆదేశించినప్పటికీ ఆర్ ఐ సర్వేయర్ నిర్లక్ష్యంతో చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్తులే ముందుకు వచ్చి భూమిని స్వాధీనం చేసుకున్నారు.



ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మద్దూరు
మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతిభ, ఏఎన్ఎం లలిత, అంగన్వాడి టీచర్లు జ్యోతి, అనురాధ, నిర్మల, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

- మర్కుక్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మర్కుక్
మండల పరిధిలోని మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు వారి అనుభవాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మారెడ్డి, విద్యాదర్‌రెడ్డి, వందన, రమణరావు, సిద్దయ్య విద్యార్థులున్నారు.



పరిసరాల పారిశుద్ధ్యంతో ఆరోగ్యం



నవతెలంగాణ-అక్కన్నపేట
అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పరిసారాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దీనివల్ల దోమల తీవ్రత తగ్గి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంతేకాకుండా గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి కాలుష్యం అవుతుందని, దీనివల్ల విపత్తుల ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ గ్లాసుల్లో టీ, వాటర్ తాగడం వంటివి అస్సలు చేయవద్దని తెలియజేశారు . ఫంక్షన్స్ ఇతర కార్యక్రమాలు ఉంటే తప్పకుండా స్టీల్ వస్తువులే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీడీవో జయరాం, ఎంపీటీసీ కంది రజిత శ్రీనివాస్ రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ ఐశ్వర్య, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ -రాయపోల్
విద్యార్థులు స్వీయ అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యతను సాధిస్తారని తుడుం శివలింగం అన్నారు. మంగళవారం ముంగిస్‌పల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు తరగతి గదులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారన్నారు. ఒక రోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషంగా పాఠశాలకు వచ్చి వారి వారి విద్యాబోధనలను తోటి విద్యార్థులకు అందజేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈవో హర్షిత, ప్రధానోపాధ్యాయులు శ్రీవల్లిక, ఒకరోజు విధులు నిర్వహించారు. ఉపాధ్యాయులుగా అభినయ్, భరత్, భరణి మారుతిలు వ్యవహరించారు.

ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా- ఎంపీడీవో ఉమాదేవి



నవతెలంగాణ-దుబ్బాక
దుబ్బాక మండల పరిధిలోని గ్రామాలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని దుబ్బాక ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. వికారాబాద్ నుండి దుబ్బాకకు బదిలీపై వచ్చిన ఉమాదేవి గురువారం దుబ్బాక నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో ఉమాదేవిని శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. ఎంపీఓ నరేందర్ రెడ్డి, సూపరిండెండెంట్ శ్యామల దేవి, బాసిత్, పలువురు పంచాయతీ కార్యదర్శులు, ఆఫీసు సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఫలితాల కోసం కష్టపడి చదవాలి

తెలంగాణ- కొండపాక
ఉత్తమ ఫలితాలు సాధించాలంటే కష్టపడి చదవాలని విశ్రాంత ఉప విద్యాధికారి పెద్దివైకుంఠం అన్నారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్ అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొండపాక ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, ఎగ్జామ్ మెటీరియల్ ను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష సాధనకు కృషి చేయాలని పేర్కొన్నాడు. క్లబ్ గవర్నర్ సోమ వనజ, క్లబ్బు ప్రతినిధి సోమ వీరేశం మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం తమ క్లబ్ సేవలందిస్తుందని తెలిపారు. కొండపాకలో అత్యధిక జీపీఏ సాధించిన విద్యార్థికి పదివేల రూపాయల నగదు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ ప్రతినిధులు సోమ శివ కుమార్, ఆత్మ రాములు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన ఎసీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన జి.మధు



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్
సిద్దిపేట డివిజన్ నూతన ఏసీపీగా జి.మధు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సీపీ. డాక్టర్ బి. అనురాధను కలసి పుష్పగుచ్ఛాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా సీపీ ఆయనను అభినందించి సిద్దిపేట డివిజన్ పరిధిలో గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యక్రమాల జరగ కుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పీడీఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగ కుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు.

జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-రాయపోల్
నిరంతరం ప్రజల కోసం తమకలాన్ని అక్షరాలుగా మార్చుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ నిజాలను వెలికితీసే జర్నలిస్టుల పై దాడులు చేయడం సిగ్గుచేటని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ మన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తు వాస్తవాలను వెలుగులోకి తేస్తే జీర్ణించుకోలేక జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరైనది కాదు అన్నారు. ప్రజా ప్రతినిధుల అక్రమ వ్యాపారులపై వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అక్కడక్కడ ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. జర్నలిస్టుపై దాడికి పాల్పడిని వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



ఇథనాల్ నిల్వ గోడౌన్ నిర్మాణ అనుమతులు రద్దు చేయాలి

- తహసిల్దార్ కు వినతిపత్రమందజేసిన నర్సింహులపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-బెజ్జంకి
పోతారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఇథనాల్ నిల్వ గోడౌన్ నిర్మాణానికి తీర్మాణం చేయడాన్ని నిరసిస్తూ ఇథనాల్ గోడౌన్ నిర్మాణ అనుమతులను ప్రభుత్వం బేషరుతుగా రద్దు చేయాలని నర్సింహులపల్లి గ్రామస్తులు అక్రోశం వెళ్లగక్కారు.గురువారం మండల కేంద్రంలోని తహసిల్ వద్ద పోతారం శివారులో ఇథనాల్ నిల్వ చేసే గోడౌన్ నిర్మాణ అనుమతులను ప్రభుత్వం రద్దు చేయాలని పలువురు నర్సింహులపల్లి గ్రామస్తులు తహసిల్దార్ ఎర్రోళ్ల శ్యామ్ కు వినతిపత్రమందజేశారు.



ఘనంగా సేవాలాల్ జయంతి



పట్టణంలో భారీ ర్యాలీ
నవతెలంగాణ- జహీరాబాద్

గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత సేవాలాల్ 285వ జయంతి ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీతో పాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారు. ర్యాలీలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జయపాల్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ వనవాసి, గిరివాసీ మనమంతా భారతవాసి సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అన్నారు. ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు,జాతి ఉద్ధారకుడు సేవాలాల్ తన పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారు. అందులో ముఖ్యంగా బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి, జాతి జాగృతి కోసం ఎంతో హితబోధ చేశాడు. తన జాతి వారిని విదేశీ పాలకుల నుంచి కాపాడిన ఘనుడు. ఆదివాసీ , గిరిజన వాసి , మనంత భారతవాసి అని అన్నారు. 'లాస్ అఫ్ కల్చర్ - లాస్ అఫ్ ఐడెంటిటీ' మన సంస్కృతి సంప్రదాయాలని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గం బంజారా సోదరులు, జంగమ సమాజ్ జహీరాబాద్ తాలూకా అధ్యక్షులు శ్రీనివాసరాజు స్వామి , వేణుగోపాల్ రెడ్డి , కార్తీక్ రెడ్డి , శంకర్ , రాజేశ్వర్ రెడ్డి , మోహన్ ,ప్రకాష్ రాథోడ్,కేతావత్ మోహన్, రవి చౌహాన్,శ్రీను,ధర్మ నాయక్, కేసు సింగ్, కిషన్ పవర్, నాగిషెట్టిరాథోడ్, హీరో నాయక్, శంకర్ రాథోడ్, విజయ రాథోడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత్ బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల మద్దతు



నవ తెలంగాణ-సిద్దిపేట

బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు పూర్తిస్థాయి మద్దతు తెలిపాయి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.వి.శ్రీకాంత్, జనార్దన్‌లు గురువారం విలేకరులతో మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని, అశాస్త్రీయ భావాలను పాఠ్యపుస్తకాల్లోకి ప్రవేశపెడుతున్నారనీ విమర్శించారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందని ఆరోపించారు. ఢిల్లీలో రైతులపై ప్రభుత్వం జరిపిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్త సమ్మెలో విద్యార్థులు, ప్రజలు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి వి.విద్యానాథ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్, నాయకులు ప్రణయ్ , హిమవంత్, వెంకట్, వెంకటేష్, షారుక్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్
నవ తెలంగాణ-సిద్దిపేట

విద్యార్థిని అదృశ్యమైనా పట్టింపు లేకుండా విధుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ మాధవిపైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ విద్యార్థినిల హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంటుందని, కానీ హాస్టల్‌లో విద్యార్థిని అదృశ్యమైనా వార్డెన్ పట్టించుకోకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థుల పర్యవేక్షణ చూడాల్సిన హాస్టల్ వార్డెన్‌లు వారిని పట్టించుకోకుండా ఉండడం వారి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సంతూ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అవసరాలకనుగుణంగా అభివృద్ధి

పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



నవ తెలంగాణ - పటాన్ చెరు

ప్రజా అవసరాలను గుర్తించి వాటికనుగుణంగా అభివృద్ధి చేస్తున్నట్లు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. పటాన్‌చెరు డివిజన్‌లోని గౌతమ్ నగర్ కాలనీలో పాత రోడ్లు దెబ్బతిని కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రూ.42 లక్షల రూపాయల వ్యయంతో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టినందుకు కృతజ్ఞతగా గురువారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌ను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల సమస్యల పరిష్కారం కోసం ప్రతి రోజు కాలనీలలో పర్యటిస్తూ కాలనీ వాసులను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. తమ కాలనీలో రోడ్ల సమస్య తెలియజేయగానే స్పందించి నూతన సీసీ రోడ్ల వేయించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో కాలనీలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయడం సాధ్యమవుతుందని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-కల్హేర్



నిజాంపేట్ మండలంలోని రాంరెడ్డిపేట్ గ్రామానికి చెందిన డీలర్ నారాయణ కుమారుడు సంతోష్ కుమార్ వివాహం మాసన్ పల్లి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యేలు మహారెడ్డి విజయపాల్ రెడ్డి, మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కల్హేర్ మండలంలోని కష్టాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రెటరీ శంకర్ వివాహం గురువారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. తర్వాత గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ భూమయ్య కూతురు వివాహం బుధవారం జరిగినందున మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మహా రెడ్డిశ్రేయరెడ్డి, కల్హేర్ జడ్పిటిసి నరసింహారెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అలీ, నాయకులు ఈశ్వర్, దుర్గారెడ్డి, సాయిరాం, భూపతి, విజయ్, బాలు ఉన్నారు.

కోలాహలంగా కొడకంచి జాతర



నవతెలంగాణ- జిన్నారం : జిన్నారం మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత ఆదినారాయణ స్వామి జాతర ఉత్సవాలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఆలయ దర్శనం కోసం హాజరవుతున్నారు. కంచి పుణ్యక్షేత్రం స్థాయిని పొందిన కొడకంచి ఆదినారాయణుడి క్షేత్రంలో బంగారు బల్లిని, శ్రీదేవి భూదేవి సమేత స్వయంభుగా వెలసిన ఆదినారాయణ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక సేవలు, భజనలు కీర్తనలు తదితరాలతో కొడకంచి గ్రామం కోలాహలంగా మారింది. కొడకంచి ఆదినారాయణ స్వామి కల్యాణోత్సవ కార్యక్రమం శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ అల్లాని రామాజీరావు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆదినారాయణ స్వామి శుభాశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సేవాలాల్ భవన నిర్మాణ స్థలం కోసం వినతి

నవతెలంగాణ - ఝరాసంగం



ఝరాసంగం మండలంలోని చిలపల్లి తాండ వాసులు సద్గురు సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణం కోసం మండల కేంద్రంలో స్థలాన్ని కేటాయించాలని గురువారం చిల్లేపల్లి తండ, భోజ నాయక్ , పూర్య నాయక్, రామచంద్రనాయక్, టోప్య నాయక్ తండ వాసులు ఝరాసంగం తహసిల్దార్ సంజీవరావుతో పాటు, ఎంపీపీ దేవదాస్ కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండలం ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలేపల్లి తండ సర్పంచ్ విజయకుమార్, తండావాసులు శివాజీ రాథోడ్ నాయకులు ముల్తాని పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

నవతెలంగాణ - సదాశివపేట



సదాశివపేట1993- 94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు పోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమములో శ్రీనివాస్ మాట్లాడుతూ నేను చదివిన పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అదే ఉద్దేశముతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటరమణ, రాంరెడ్డి, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీఐ అనిల్ కుమార్‌కు సీపీఐఎం నాయకుల సన్మానం

నవతెలంగాణ -జోగిపేట : జోగిపేట నూతన సీఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనిల్ కుమార్‌ను గురువారం అందోల్ డివిజన్ సీపీఐఎం పార్టీ కార్యదర్శి డి.విద్యాసాగర్ సన్మానించారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయనను కలిసి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట దళిత సంఘాల నాయకులు సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం

నవతెలంగాణ- జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్మికులకు గురువారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిన్నారం మండలం యువజన కాంగ్రెస్ నేతలు కోర బోయిన నరేష్, యనగండ్ల నరేందర్, కోటేష్, పల్వాటి భాస్కర్, గ్రామపంచాయతీ సెక్రెటరీ లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.

చిలుక నర్సప్పకు సన్మానం

నవ తెలంగాణ -గజ్వేల్ : భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదంటూ గత 20 సంవత్సరాల నుంచి భారత దేశమంతటా పర్యటిస్తూ మార్కండేయ మహర్షి జీవిత చరిత్రను తెలియజేస్తూ హిందూ సంస్కృతి సాంప్రదాయాల గురించి గురుస్వామి చిలుక నర్సప్ప ప్రభోదిస్తూ గురువారం గజ్వేల్‌కు వచ్చిన సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు వారిని ఘనంగా సన్మానించి సీతారాముల ఫోటో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిలుక నర్సప్ప తన జీవితాన్ని భక్తికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. భారతదేశ మంతట తిరిగి మార్కండేయ స్వామి మాలల గురించి వివరించి గత 20 సంవత్సరాల నుంచి 5లక్షలకు పైగా మాలలను భక్తులు ధరించేలా చేశాడన్నాడు. శాశ్వతమైనది భగవన్నామమే అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ నిర్వాహకులు దొంతుల ప్రభాకర్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిజాంపూర్ గ్రామవాసి జలగల బాలరాజు దారుణ హత్య



నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామంలో గురువారం ఉదయం 12:30 సమయంలో నిజాంపూర్ గ్రామానికి చెందినటువంటి జలగల బాలరాజ్ తండ్రి గంగయ్య 40 సంవత్సరాలు, వి వో ఏ వృత్తి గల వ్యక్తిని నిజాంపూర్ గ్రామ శివారులో గల మనోరంజన్ రెడ్డి రేకుల షెడ్డు గది నందు గుర్తు తెలియని వ్యక్తులు చంపాలని ఉద్దేశంతో ఒక పథకం ప్రకారం బాలరాజు గొంతు చుట్టూ బట్టతోనో లేక తాడుతోనో గొంతు బిగించి చంపేసి రేకుల షెడ్డు గదిలో పడుకోబెట్టి చంపిన ఆనవాళ్ళు ఎవరికి తెలియకుండా శవం చుట్టూ కారంపొడి చల్లినట్లు తెలుస్తోంది. జలగల బాలరాజు యొక్క జలగల నిర్మల, సి ఐ బాలస్వామి వివరణ ఇచ్చినట్టు తెలిపారు. సీ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

సాంఘిక దురాచారాలపై అవగాహన

నవతెలంగాణ-మద్దూరు



సాంఘిక దురాచారాల పైన మద్దూరు, దూల్మిట్ట మండలాల్లోని అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీవో రామ్ మోహన్, అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల గురించి సాంఘిక దురాచారాలు, బాల్యవివాహాలు, అంటరానితనం, మద్యపానం, ధూమపానం, యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఈనెల 7 తేదీ నుంచి 14వ తేదీ వరకు. గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు బొప్పు కనకమ్మ నాగయ్య, కూరెల్ల రాజు గౌడ్, పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, మాధవ్ జాదవ్, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.